

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 31 డిసెంబర్ 2025

పేజీలు 19


తెల్లవారుజామున 3.30 గంటల నుంచి ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు

గోవింద నామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకొన్న భక్తులు

స్వామివారి దర్శనానికై ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లలోకిక్కిరిసిన భక్తులు

కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొన్న ఎమ్మెల్యే కందికుంట

స్వామి వారి బ్రహ్మోత్సవాలు మరింత వైభవంగా నిర్వహిస్తాం.. ఎమ్మెల్యే

శ్రీవారిని దర్శించుకొన్న జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు కల్పన

కదిరి డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చర్యలు

## వైకుంఠ ఏకాదశి
# వైభవం



ఉత్తర రాజగోపురం కింద భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు, అమ్మవార్లు

శ్రీవారిని దర్శించు కొంటున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దంపతులు



స్వామి వారిని దర్శనానికి తూర్పురాజగోపురం ముందు క్యూలైన్లలో ఉన్న భక్తులు



ఆలయంలోకి ప్రవేశిస్తున్న భక్తులు

## ఖాద్రీశుడి దర్శనానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు

కదిరి, మేజర్‌న్యూస్ :

శ్రీలక్ష్మీనారసింహుడు కొలువైన ఖాద్రీ(కదిరి) క్షేత్రంలో వైకుంఠ ద్వారం (ఉత్తర రాజగోపురం)కింద కొలువైన ఖాద్రీశుడిని దర్శించుకొనేందుకు అశేష భక్త జనులు తరలివచ్చారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలనుంచి ఉత్తర రాజగోపురం కింద శ్రీవారు,శ్రీదేవి,భూదేవి సమేత స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అంతుకుముందు ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి. నరసింహాచార్యులు యాగశాలలో స్వామి వారికి నిత్యకైంకర్యాలలో, అభిషేకాలు నిర్వహించగా.. ఉభయదారులు యాదాళం బాలాజీకుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శ్రీదేవి, భూదేవి సమేతుడైన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తిని అత్యంత సుందరమైన పుష్పాలతో అలంకరించి అర్చకులుపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఉత్తరరాజగోపురం ఆస్థానానికి చేర్చి ఫలపుష్పాది, హారతులిచ్చి పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ దీపకాంతుల మధ్య స్వామివారిని భక్తులు కనులార వీక్షించి..

మిగతా 2లో



వైకుంఠ ఏకాదశి వేళ భక్తులకు
# భరోసా భద్రత

### జిల్లా ఎస్పీ జగదీష్, ప్రత్యేక పర్యవేక్షణ.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రధాన వైష్ణవ ఆలయాల్లో భక్తులకు ప్రశాంతమైన, సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ పి. జగదీష్, ప్రత్యేక ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలు అమలు చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే పాతవూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం, రైల్వే ఫీడర్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణను పర్యవేక్షించారు. భక్తుల రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులు సులభంగా ఆలయ ప్రాంగణంలోకి చేరుకునేలా,

మిగతా 2లో





# దాబాల డాబులు..

యథేచ్ఛగా మద్యపానానికి అనుమతి..

చోద్యం చూస్తున్న ఇటుకలపల్లి, రూరల్ పోలీసులు..

పాంప్లెట్లు ముద్రించి మరీ 31 వేడుకలకు ఆహ్వానం...

05

## విద్యార్థుల నుంచి
# దోచుకో.. దాచుకో..

### పేరు ఒకటే కళాశాల నిర్వహణ రెండు చోట్ల!!

రూ.35 వేల నుంచి 40 వేల దాకా ఫీజులు వసూల్

ఎంతైనా వసూలు చేసుకోవచ్చు అని అంటున్న కళాశాల యాజమాన్యం

పెట్రోల్ బంక్ పక్కనే

ఆ కళాశాలకు పేరు ఒకటే కానీ తరగతుల నిర్వహించేది మాత్రం రెండు చోట్ల. ఆ కళాశాల నిర్వహణకు కావలసిన కనీస సౌకర్యాలు కూడా నిల్. ప్రమాదకరంగా ఆ కళాశాల ఉన్న ఫీజులు మాత్రం నిబంధనలు అతిక్రమించి దండిగా వసూల్. దోచుకోవడమే ధ్యేయంగా ఉన్నటువంటి ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు శూన్యం.

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్

ప్రమాదకరంగా కళాశాల

సరైన సౌకర్యాలు లేకున్నా ఫీజులు అధికంగా వసూల్ !

ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహణ..

అంతంత మాత్రంగ అగ్ని నివారణ పరికరాలు





02



పారిశ్రామిక రంగాన్ని పటిష్టపరిచేలా
# పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి...

### కలెక్టర్ ఓ.ఆనంద్.

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ఆయా శాఖల అధికారులు ప్రోత్సహించి పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 65వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ ఇండస్ట్రీస్, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపిక

మిగతా 02

## వైకుంఠ ఏకాదశి కార్యక్రమంలో పాల్గొన్న కాలువ భరత్



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు కాలువ భరత్ మంగళవారం గుమ్మగట్ట మండలం 75 వీరాపురంలో గ్రామంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకుంఠ ద్వారాలు తెరచుకునే ఈ పవిత్ర రోజున దేవదేవుడైన ఆంజనేయస్వామి వారి కృపా కటాక్షాలు రాయదుర్గం నియోజకవర్గ మరియు 75. వీరాపురం ప్రజలందరిపై ఎల్లప్పుడూ , ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలతో , ఆయుష్ ఆరోగ్యాలతో, అభివృద్ధి వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కాలువ భరత్ అన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, నాగరాజు, డీలర్ టీడీపీ నాయకులు కార్యకర్తలు, వెంకీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైల్‌వన్ యాప్ ద్వారా జనరల్ టిక్కెట్ బుక్ చేసుకుంటే మూడు శాతం రాయితీ... రైల్వేబోర్డు ఆదేశం...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రైల్ వన్ యాప్ ద్వారా రైళ్లలో జనరల్ టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు మూడు శాతం రాయితీ సదుపాయం కల్పిస్తున్నట్లు రైల్వే తెలిపాయి డిజిటల్ టికెట్ బుకింగ్‌ను ప్రోత్సహించే క్రమంలో భాగంగా భారతీయ రైల్వే తాజాగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రైల్ వన్ యాప్‌లోని ఆర్-వాలెట్ ద్వారా టికెట్లు బుక్ చేసిన వారికి మూడు శాతం క్యాష్‌బ్యాక్ అందుతున్న విషయం ప్రయాణికులకు తెలిసిందే.ఈ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని రైల్వేబోర్డు స్పష్టంచేసింది. ఇకపై ఆర్-వాలెట్ తోపాటు, ఇతర అన్ని డిజిటల్ చెల్లింపు మార్గాలద్వారా రైల్ వన్ యాప్‌లో జనరల్/ అన్ రిజర్వుడు టికెట్లు బుక్ చేసిన వారికికూడా మూడుశాతం రాయితీ వర్తించనుంది. ఈరాయితీ పథకం 2026 జనవరి 14 నుంచి 2026 జూలై 14 వరకు ఆరు నెలల పాటు అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. ఈపథకం అమలు/ పనితీరుపై అభిప్రాయాలను సేకరించి, తదుపరి నిర్ణయం తీసుకుంటామని వారు వెల్లడించారు.ఇందుకు సంబంధించి అవసరమైన మార్పులను రైల్ వన్ యాప్‌లో అమలు చేయాలని రైల్వేబోర్డు ఈసందర్భంగా క్రిస్ వ్యవస్థకు ఆదేశించింది.

## వైకుంఠ ఏకాదశి వేళ భక్తులకు భరోసా.. భద్రత

▸▸ మొదటి పేజీ తరువాయి

వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ప్రత్యేక సహకారం అందించేలా చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు ప్యాట్రోలింగ్ పెంచి, ప్రశాంత వాతావరణంలో పూజలు జరిగేలా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పని చేసింది. ఈ ఏర్పాట్ల ఫలితంగా వేలాది మంది భక్తులు ఆనందంగా, భద్రతాభావంతో దర్శనాలు చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, సీఐలు ధరణికిశోర్, క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, రాజేంద్రనాథ్ యాదవ్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి...

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 2 యూనిట్లకుగాను విద్యుత్ రాయితీలకు 29 వేల 777 రూపాయలు, వడ్డీ రాయితీ కింద 2 యూనిట్లకుగాను 2 లక్షల 37 వేల 142 రూపాయలు, పెట్టుబడి రాయితీ కింద 5 యూనిట్లకుగాను 2 కోట్ల 49 లక్షల 78 వేల 151 రూపాయలు, అమ్మకపు పన్ను రాయితీ కింద 1 యూనిట్లకుగాను 28 లక్షల 85 వేల 711 రూపాయలు, స్టాంప్ డ్యూటీ రాయితీ కింద 1 యూనిట్లకుగాను 1 లక్షల 02 వేల 235 రూపాయలు, సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఎంఎస్ఎంఈ పార్కులలో ఇంజనీరింగ్ పనులు జనవరిలోపు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పెద్ద, మెగా ప్రాజెక్టులైన సోలార్, విండ్, నేషనల్ హైవే, రైల్వే, తదితర ప్రాజెక్టులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని, ప్రాధాన్యత ప్రకారం భూ సేకరణ, భూ బదలాయింపు చేపట్టాలన్నారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్ఎం ఏపిఐఐసిని ఆదేశించారు.

## విప్‌ను ఉల్లంఘించిన కౌన్సిలర్లపై అనర్హత వేటు వేయండి : మాజీ ఎంపీ

కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్‌ను ఉల్లంఘించిన కౌన్సిలర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కళ్యాణదుర్గంలోని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి (ఆర్డీవో) వసంత బాబును కలిసి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ... మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో భాగంగా పార్టీ జారీ చేసిన అధికారిక విప్‌ను కొందరు కౌన్సిలర్లు బేఖాతరు చేశారని విమర్శించారు. నిబంధనల ప్రకారం విప్‌ను ఉల్లంఘించిన వారిపై అనర్హత వేటు వేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల అధికారులు స్పందించి



తగిన చర్యలు తీసుకోకపోతే తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు.రాజ్యాంగబద్ధంగా జరిగిన ఎన్నికల్లో క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు వివిధ మండలాల కన్వీనర్లు పార్టీ లీగల్ సెల్ నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వైభవం..

▸▸ మొదటి పేజీ తరువాయి

గోవింద నామస్మరణ చేస్తూ దర్శించుకోవడం జరిగింది. తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రారంభమైన స్వామి దర్శనం..రాత్రి వరకు కొనసాగింది. ఆలయ తూర్పు రాజగోపురం ముందున్న స్వాగతం తోరణం వద్ద నుంచి ప్రత్యేకంగా క్యూలైన్లను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. వివిధ ప్రాంతాలనుంచి అశేషంగా భక్తులు తరలిరావడంతో క్యూలైన్ల క్రిక్కిరిశాయి. భక్తులు ఆలయంలోకి ప్రవేశించగానే ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి గోవిందా..గోవిందా..అంటూ దర్శించుకొన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర రాజగోపురం కింద కొలువై ఉన్న లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. కోరిన కోర్కెలను స్వామివారు తీరుస్తారని ప్రతీతి.ఈ ఏడాది అంతా కుటుంబ సభ్యులంతా ఆయారోగ్యాలు, సుఖ సంతోషాలతో గడుపుతారని భక్తుల నమ్మకం. అశేషంగా తరలివచ్చిన భక్తులతో క్యూలైన్లతో పాటు తిరుమాఢ వీధులన్నీ భక్తులతో క్రిక్కిరిసిపోయాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది.ముక్కోటి ఏకాదశి సందర్భంగా గత పది రోజులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచనలతో ఆలయ అధికారులు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ దీపాలంకరణతో అలంకరణగావించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఉత్తరరాజగోపురం కింద కొలువైన స్వామివారిని శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్‌తో పాటు పలు రాజకీయ పార్టీనాయకులు దర్శించుకొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి, కదిరి పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, రూరల్



సీఐ నాగేంద్ర, రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ సీఐ నిరంజన్‌రెడ్డిల ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. అశేషంగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా వాహనాలు తిరుమాఢ వీధుల్లోకి అనుమతించకుండా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలు పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

**కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ :** ఉత్తర రాజగోపురం కింద కొలువైన ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని తెల్లవారుజామునే కదిరిశాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి దంపతులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.ఎమ్మెల్యే దంపతుల రాక సందర్భంగా ఆలయ ఈఓ,ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడారు. సమస్త మానవాళికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున శ్రీవారిని దర్శించుకోవడంఎంతో పుణ్యఫలమని తెలిపారు. ముక్కోటి ఏకాదశితో పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంతవైభవంగా నిర్వహిస్తామని..ప్రతి భక్తుడు స్వామిని దర్శించుకొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథితో పాటు వివిధ రాజకీయాల పార్టీల నాయకులు సైతం స్వామి వారినిదర్శించుకొన్నారు.

## విద్యార్థుల నుంచి దోచుకో.. దాచుకో

▸▸ మొదటి పేజీ తరువాయి

**చదువుల పేరుతో పైసా వసూల్ :** గుంతకల్ పట్టణంలోని బస్టాండ్ కు ఆనుకొని ఒక జూనియర్ కళాశాల ఉంది. గతంలో ఈ కళాశాలను ఒకే చోట నిర్వహించేవారు కానీ ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరగడంతో బాలికలను ఒక చోటు బాలురను మరొకచోటు నిర్వహిస్తున్నారు. మొత్తం కలిపి దాదాపు 1150 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే ఆ కళాశాలకు బోర్డు నుంచి 15 వేల నుంచి 25 వేల వరకు కోర్సును బట్టి ఫీజులు వసూలు చేయాలని నిబంధనలు ఉన్న వీరు మాత్రం నిబంధనలు అతిక్రమించి 35 వేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే బోర్డు నుంచి ఇంతే వసూలు చేయాలని అసలు లేదని ఎంతైనా వసూలు చేసుకోవచ్చని కళాశాల యాజమాన్యం చెబుతున్నారు. దీంతో పాటుగా పరీక్షల ఫీజులు, ప్రాక్టికల్ ఫీజులు అంటూ మరింత వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ఫీజులకు తగ్గట్టుగా కనీస సౌకర్యాలు కూడా లేకుండా కళాశాలను నిర్వహిస్తున్నారు.

**పెట్రోల్ బంక్ ఎదురుగానే కళాశాల నిర్వహణ :** పెట్రోల్ బంక్ కు ఎదురుగానే ఈ కళాశాలను నిర్వహిస్తున్నారు. ఈ విధంగా ఉండటంతో ఈ కళాశాలకు బోర్డు నుంచి అనుమతి ఎలా వచ్చిందని ప్రజలు అయోమయంలో ఉన్నారు. అంతేకాకుండా ఆ కళాశాలలో అగ్ని నియంత్రణ పరికరాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయి. దీంతోపాటుగా నిత్యం రద్దీగా ఉండి ఎంతో శబ్దంతో ఉన్నటువంటి బస్టాండ్ పక్కనే కళాశాల ఉండటంతో ఆ శబ్దానికి విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ యాజమాన్యానికి చెప్పలేనని పరిస్థితులలో ఉన్నారు. దీంతోపాటుగా బాలురు చదివే కళాశాలలో గదులు ఇరుకిరుకుగా ఉన్నాయి. ఆ కళాశాలను మూడంతస్తుల భవనంలో నిర్వహిస్తున్నారు. కానీ పోవడానికి రావడానికి ఒకే దారి ఉంది ఏదైనా ప్రమాదం జరిగితే అంతే సంగతులు. నిబంధనలు అతిక్రమించే కళాశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు గుంతకల్లులో ఉన్న ఆ కళాశాలపై ఇంతవరకు కన్నెత్తి కూడా చూడలేదు.

**ఎంతైనా వసూలు చేసుకోవచ్చు : చంద్రశేఖర్, కళాశాల కరస్పాండెంట్. :** విద్యార్థుల నుంచి ఇంతే వసూలు చేయాలి అని బోర్డు నుంచి అటువంటి నిబంధన లేదు. మేము ఇస్తున్న బోధనబట్టి ఎంతైనా వసూలు చేసుకోవచ్చు. విద్యార్థుల నుంచి 35 వేల వరకు మాత్రమే వసూలు చేస్తున్నాం.

## నరసింహస్వామిని దర్శించుకున్న బిజెపి నేత దగ్గుపాటి సౌభాగ్య



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య పెన్నహోబిలం దేవాలయాన్ని సందర్శించి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయ సన్నిధికి చేరిన దగ్గుపాటి సౌభాగ్య తొలుత తన కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర ద్వారం ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు దగ్గుబాటి సౌభాగ్య ఆమె కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌ను ఘనంగా సన్మానించిన ముస్లిం సోదరులు.



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలలో పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన తలారి గౌతమిసోమశేఖర్ ను పట్టణంలోని ముస్లిం సోదరు లు జిల్లా పార్లమెంట్ కార్యదర్శి శామీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహీం వారి స్వగృహంలో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు, అభినంద నలు తెలియచేశారు. ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చినందుకు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కి ధన్యవాదాలు తెలియజేశారు. సన్మానించిన వారిలో....మాజీబిసి సెల్ అధ్యక్షుడు ఇటుకలరామాంజినేయులు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ రహీం (బుజ్జి) 22వార్డు సి ఒ అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ అన్వర్ భాష, మాజీ కో ఆప్షన్ మునీర్ ఖాన్ ,22వార్డు సెక్రటర భార్గవ్,ఇబ్రహీం,శర్మన్,రంగనాథ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ.9.90 కోట్లతో గుంతకల్లులో

# ధర్మవరం రైల్వేగేటు ఆర్‌యూబి నిర్మాణం..

**-నూతన సంవత్సరంలో శుభారంభం...**

**-భూసేకరణ,వంతెన ఎత్తుపెంపు పనులకు రూ. 4 కోట్లు..**

**-నిర్వాసితులకు రూ.2.20 కోట్లు..**

**-ఇప్పటికే రూ.1.80 కోట్లను జమ చేసిన రైల్వే...**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ఐదు దశాబ్దాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా... కొందరు ఉన్మాదుల స్వార్థం ఫలితంగా... ఇంకొ కొందరు స్వార్థరాజకీయ నాయకుల మధ్య గడచిన ఐదు దశాబ్దాలుగా నలిగిన గుంతకల్లు పట్టణంలోని సమస్యగా మారిన ధర్మవరం రైల్వేగేటు సమస్యకు ఎట్టకేలకు నూతన సంవత్సరంలో శుభం కార్డు పడనుంది. పట్టణంలోని ధర్మవరం రైల్వేగేటుకు చెందిన రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్ యూ బి) నిర్మాణపు పనులు జనవరి 02 నుంచి ప్రారంభంకానున్నాయి.

**ధర్మవరం రైల్వే గేటు ప్రస్థానం:** చారిత్రాత్మక గుంతకల్లు రైల్వే ధర్మవరంగేటు శతాబ్దకాలం క్రితం నాటిపాలకులు మీటర్ గేజ్ హాయంలో గుంతకల్లు-బెంగళూరు/తిరుపతి/విల్లుపురం మార్గమధ్యంలోని గుంతకల్లులో ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన గుంతకల్లు-ఆలూరు తొలిరోడ్డు మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగకుండా కిలోమీటర్ నంబర్ 278/5-8వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన నంబర్ 157 మ్యాన్డ్ లెవెల్ క్రాసింగ్ గేటును రైల్వేశాఖ ఏర్పాటు చేసింది. కాలక్రమేణా గుంతకల్లు, ఆలూరు మధ్య ట్రాఫిక్ పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం గుంతకల్లు-ఆలూరు-గుంతకల్లు మధ్య తిరిగే వాహనాలను రైల్వే స్టేషన్ రోడ్, రైల్వేస్టోర్, రైల్వేఇన్స్టిట్యూట్, ప్రభాత్ నగర్ మోహిదినాబాద్ హనుమాన్ నగర్ నాటి బర్మాషెల్, ఐ ఒ సి,పోస్టల్ స్టోర్స్, బిపిఎల్ కంపెనీ, డిటర్జెంట్ సోప్, వంటనూనెల ఫ్యాక్టరీల మీదుగా మళ్లించింది. ఇదిలావుండగా మిస్కినాబాద్, గులాంషాఖాద్రీ కాలనీ, పోర్టర్స్ లైన్, బెంచికొట్టాల,మస్తాన్ పేట, అచారమ్మకొట్టాల, పి అండ్ టి కాలనీ,భాగ్యనగర్, ప్రశాంతినగర్ నివాసస్తులు ధర్మవరంగేటు మీదుగా వెళ్లే వాహనాల రద్దీ ఏ ఏడాదికి ఆ ఏడాది పెరుగుతుంది. గత అర్ధ శతాబ్దిగా దర్మవరం గేటు ట్రాఫిక్ సమస్యపై సామూహిక నిరసనలు, ఆందోళనలు మొదలయ్యాయి. నాటినుండి ఏ ఎన్నికలు వచ్చినా పట్టణంలో ధర్మవరంగేటు సమస్యనే ప్రధాన సమస్య/ ఎజెండాగా మారింది. వాస్తవానికి రైల్వేశాఖ



ప్రస్తుతం టి.బి బంగ్లా రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన బంకుల బజార్ చివరి నుండి అరుణాచలం కాంప్లెక్స్ వరకు రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి)కి లేదా వైట్ రోజ్ స్కూల్ నుంచి ముస్తఫా నెట్ సెంటర్ వరకు ఆర్ యు బి లు నిర్మించాలని అనేక దఫాలుగా ప్లాన్లు సిద్ధం చేసిన స్థానికుల నుంచి వ్యతిరేకతలు రావడంతో నాటి నుండి ఎందరో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మున్సిపల్ ఛైర్మన్ లు డి ఆర్ ఎం లు మారిన ఈసమస్య " ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది " చందంగా తయారైంది. 2024 మార్చి 16న శనివారం అప్పటి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఆర్ యు బి నిర్మాణపు పనులను చేపట్టేందుకు భూమిపూజను సైతం చేశారు. అయినా షరామామూలే. మళ్లీ సమస్య మొదటికి వచ్చింది. దీంతో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు,మున్సిపల్, రైల్వే అధికారులు చర్చించి సమన్వయంతో జటిలమైన,ప్రజల మనోభావాలకు సంబంధించిన ఈ సున్నితమైన సమస్యను ఎలాగైనా పరిష్కరించాలనే నిర్ణయంతో స్థానికులను ఒప్పించి, ప్లాన్ సవరించి రైల్వే, మున్సిపల్ అధికార యంత్రాంగం ఏకాభిప్రాయంతో ధర్మవరం గేట్ ఆర్ యు బి సమస్యను కొలిక్కి తెచ్చారు. దీంతో ధర్మవరం రైల్వేగేటు ఆర్ యు బి నిర్మాణ పనులకు 2026 నూతన సంవత్సరంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి.

**ప్రస్తుతం నిర్మిస్తున్న ఆర్ యు బి ప్రాజెక్టు వివరాలు:** ఈప్రాజెక్టు పనులలో భాగంగా ఆర్‌యుబి, ఇరువైపులా రైల్వే సరిహద్దుల వరకు అప్రోచ్ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం పనులను రైల్వేశాఖ రూ.9.90 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతుండగా, ఇందులో మొత్తం భూసేకరణ, ఆర్ యు బి ఎత్తు పెంపు, షిఫ్టింగ్ పనుల అంచనా వ్యయం కలిపి రూ. 4 కోట్లు కాగా, రైల్వే శాఖ ఇప్పటికే రూ.1.80 కోట్లు రూపాయలను మున్సిపాలిటీ లో జమ చేసింది. మరో రూ.2.20 కోట్ల రూపాయలను మున్సిపాలిటీ వెచ్చిస్తోంది. భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2.31 కోట్లు రూపాయలను చెల్లించనున్నారు. అలాగే రైల్వే భూమిని అక్రమ ఆక్రమణల తొలగింపు చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి రైల్వేకు అప్పగించడంతో 'యూ/సి' ఆకారంలో ఆర్ యు బి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

## అనుమతులు లేకుండా
# భవనాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు

**- కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ అభివృద్ధి అధికారి యు. హిదయాతుల్లా**

**- అనధికార భవనాల యజమానులకు నోటీసులు అందజేత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం మండల పరిధిలోని రుద్రంపేట, కక్కలపల్లి కాలనీ పంచాయతీలలో ఎవరైనా.. అహుడా అనుమతులు లేకుండా.. అనధికారికంగా భవనాలు నిర్మించిన, వెంచర్లు వేసిన చట్టపరమైన చర్యలు తప్పవని గ్రేడ్ వన్ పంచాయతీ అభివృద్ధి అధికారి యు. హిదయాతుల్లా అన్నారు. మంగళవారం ఆయన సచివాలయ ఉద్యోగులతో కలిసి రుద్రంపేట గ్రామపంచాయతీ లోని సర్వేనెంబర్ 146/3 లో అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టిన భవన నిర్మాణ యజమానులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా హిదయాతుల్లా అనధికార భవనాలు నిర్మిస్తున్న నిర్వాహకులకు .. అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని గత రెండుసార్లు నోటీసులు జారీ చేశామని, మేము జారీ చేసిన నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడంతో మూడవసారి నోటీసులు అందజేసి భవన నిర్మాణ పనులను నిలుపుదల చేసినట్లు తెలిపారు. అనుమతి తీసుకోకుండా బిల్డింగ్ నిర్మాణ పనులు చేపడితే సెక్షన్ 88 (2) ప్రకారం కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేయబడతామని హెచ్చరించారు.

## ప్రజలకు నూతన శుభాకాంక్షలు
## తెలిపిన డిఎస్పి రవిబాబు..

**జనవరి అంటూ రోడ్లపై అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు డిఎస్పి**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- 31 అంటూ రోడ్లపై తాగి కేకులు కట్ చేస్తే కఠిన చర్యలు తప్పవు.. డీఎస్పీ రవి బాబు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ.. ప్రజలు ఈ సంవత్సరం లో ఆయు ఆరోగ్యాలతో, సుఖసంతోషాలుగా ఉండాలని, అలాగే నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి, ప్రజలు ముఖ్యంగా యువత, పోలీసులకు సహకరించాలి. ఎవరూ కూడా రోడ్లమీద తాగి, అల్లర్లు, ఆందోళనలు చేసుకోకుండా సంతోషంగా నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని, అలా కాదని ఎవరైనా అల్లరి ముకలు, రోడ్లమీద తాగి అల్లర్లు సృష్టించి ప్రజలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రయత్నం చేస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్య తో పాటు రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తామని, మీడియా ద్వారా ప్రజలకు, యువకులకు, తెలియజేశారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని
## దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు ఉండాలని, రాష్ట్ర సమష్టిగా అభివృద్ధి చెందాలని స్వామివారి వేడుకున్నట్లు తెలిపారు.

## కమిషనర్ బాలస్వామిని మర్యాదపూర్వకంగా
## కలిసిన డిప్యూటీ కమిషనర్ అంజయ్య



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామిని డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అంజయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కమిషనర్ చాంబర్లో కలిశారు. డిప్యూటీ కమిషనర్ గా జాయినింగ్ రిపోర్ట్ అందించిన సందర్భంగా కమిషనర్ బాలస్వామిని కలిసి పూల మొక్కను అందజేశారు.

## ఘనంగా
## ముక్కోటి ఏకాదశి పూజలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నరసింహా కాలనీ లో ఉండే అహోబిలం నరసింహ స్వామి ఆలయం లో ఏకాదశి సందర్భంగా స్వామి వారికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ.. హిందువులకు అత్యంత ముఖ్యమైన పర్వదినం వైకుంఠ ఏకాదశి ఈ రోజున భక్తులు ఉపవాసం ఉండి నరసింహ స్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను చేస్తారు. ఈ రోజున స్వామిని పూజిస్తే జీవితంలోని బాధలు, సమస్యలు తొలగిపోతాయని నమ్ముతారు. కాగా, ఏడాది పొడవునా అన్ని ఏకాదశులను సరిగ్గా పాటించలేని వారికి.. ఈ వైకుంఠ ఏకాదశి ఒక అరుదైన అవకాశంగా చెబుతారు అని తెలియజేశారు. అనంతరం ఎల్లమ్మ కు అలంకరణ చేసి పూజా కార్యక్రమం నిర్వహించి స్వాములవారి తీర్థ, ప్రసాదలను భక్తులకు అందజేశారు.

## దేవాలయాలకు ఆనుకొని విద్యుత్ లైన్ వేయకండి...

**ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి**



కనేకల్, మేనేజర్ న్యూస్ : హనకనహల్ గ్రామంలో ఇటీవల విద్యుత్ లైన్లను ఆధునికరిస్తూ లాగుతున్న వైర్లను స్తంభాలను శ్రీ బచ్చన కల్లేశ్వర స్వామి మరియు బెగ్గర్ లింగేశ్వర స్వామి దేవాలయమునకు ఆటంకము కలగజేయుటకు కొందరు దురుద్దేశపూర్వకంగా దేవాలయానికి ఆనుకొని పోల్స్ నాటుటకు లైన్ లాగించడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో దేవాలయం కమిటీ వారు వారితో గొడవ పడకుండా కనేకల్ ఏఈ శంకర్ నాయక్ కు ఆలయ కమిటీ వారు ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు అభ్యంతరాన్ని అర్జీ రూపంలో సమర్పించారు. దీనికి సంబంధించిన ఏఈ అనుకూలంగా స్పందించి దేవాలయానికి ఆటంకం కలగకుండా పోల్స్ నాటిస్తామని తెలిపినట్లు ఆలయ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ వారు పాల్గొని ఏఈకి అర్జీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయం భక్తాదులైన షావుకారి కొట్లో లింగప్పదేవర ఇంటి మల్లప్ప, కోరి యోగేశ్వర్ రెడ్డి, కోరి నాగేంద్ర పాటిల్ గాది లింగప్ప, కోరి నాగేంద్ర, కాలన గౌడ్ గారి బసవరాజు, ముద్దే స్వామి, గొట్టం నాగరాజు, కోరి లక్ష్మణస్వామి, రాకెట్ల రాజా, వట్టెలప్ప గారి నాగరాజు, పూజారి నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగినది.

## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు
## ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య విలువలకు మారుపేరుగా ఉంటుందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు అన్నారు.. మంగళవారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను నాగలి రాజు ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు మర్రి స్వామి, సూర్య విలేకరి శివప్రసాద్ పాల్గొన్నారు.

## పెన్నోహోబిలంలో
## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**స్వామి ఉత్తర ద్వార దర్శనానికి తరలివచ్చిన భక్తజనం**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నోహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఏకాదశి వేడుకల పర్యవేక్షణ అధికారి మల్లికార్జున ప్రసాద్, దేవాలయ కార్యనిర్వాహణ అధికారి సివిఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు దేవాలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహస్వామి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం, అలంకార సేవలు, విశేష అర్చనలు, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను భక్తుల దర్శనార్థం ఉత్తర ద్వారం వద్ద కొలువు దీర్చారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయంలో స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి దర్శనార్థం భక్తులకు దేవాలయం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు అన్నదాన సంతర్పణ కావించారు. తాత్కాలిక హుండీ ద్వారా స్వామికి రూ.4,019వేలు, దర్శన టికెట్ల ద్వారా రూ.46,570వేల ఆదాయం సమకూరిందని చెప్పారు. స్వామి అమ్మవార్లకు గుమ్మేపల్లికి నివాసులు దేగల ఓబులేష్ అనే భక్తుడు 1 కేజీ 206 గ్రాముల వెండి కిరీటాలు కానుకగా ఇచ్చినట్లు వెల్లడించారు. అదేవిధంగా కోటప్ప, గుమ్మనూరు వారి కుటుంబ సభ్యులు స్వామి గర్భాలయానికి ఇత్తడి తలుపులు చేయించినట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి వేడుకల సందర్భంగా ఉరవకొండ సిఐ మహానంది పర్యవేక్షణలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగటి నాగరాజు, సీనియర్ నాయకులు ఏళ్ల తిమ్మప్ప, వైకుంఠ ద్వారం ద్వారా నరసింహ స్వామిని దర్శించుకున్నారు.

### ఎమ్మెల్యే సురేంద్రబాబును గజమాలతో

# సన్మానం చేసిన మైనార్టీ కులస్తులు

**మైనార్టీ కులస్తులకు అండగా ఉంటాం**

**మైనార్టీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం - ఎమ్మెల్యే**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ఇటీవల నామినేట్ పోస్టును పొందిన మైనార్టీ నాయకులు, పార్లమెంట్ కార్యదర్శిగా షామీర్ ను ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రతిపాదించి ఎన్నుకున్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో గజమాలతో మైనార్టీ కులస్తులతో కలిసి, నూతన పార్లమెంట్ కార్యదర్శి షామీర్ ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన సన్మానం చేశారు. పార్లమెంట్ కార్యదర్శి మాట్లాడుతూ మైనార్టీ కులస్తులకు ఎమ్మెల్యే నామినేట్ పోస్టు ఇచ్చి, మైనార్టీలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు అండగా ఉన్నారని, ఎమ్మెల్యే అభివృద్ధి, ఆశయాలను, మరింత బలోపేతం చేయడానికి శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానని షామీర్ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి ముస్లిం సోదరులు పార్టీకి అవినాభావ సంబం ధాలు ఉన్నాయని, ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు, రంజన్ తోఫా, చంద్రన్న కానుక, మైనార్టీలకు ఇస్తూ, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాబోయే రోజుల్లో మైనార్టీలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మైనార్టీ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్న భక్తులు**




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని శ్రీరంగాపురం రంగ నాథ స్వామి ఆలయంలో బెలుగుప్పలో నగరేశ్వర స్వామి ఆలయంలో వెలసిన వెంకటేశ్వర స్వామి, రామసాగరం సమీపమున పెన్నా నది ఒడ్డున బూదగుమ్మలో వెలసిన వెంకటరమణ స్వామి ఆలయాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వాముల వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి స్వామివారిని పూలతో సుందరంగా అలంకరించి అనంతరము స్వామివారిని భక్తులకు దర్శించుకున్నారు. ఇందులో భాగంగా పలు గ్రామాల నుండి శ్రీరంగాపురం, బెలుగుప్ప, బూదుగుమ్మ గ్రామాలకు భక్తులు అధిక సంఖ్యలో ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి దేవాలయం చుట్టూ భక్తుల నడుమ ఊరేగింపు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**జనార్ధన వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో లక్ష దీపోత్సవం**

**స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తజనం**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండల కేంద్రం వజ్రకరూరు స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసిన లక్ష్మీనారాయణ స్వామి, జనార్ధన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే లక్ష్మీనారాయణ స్వామి, జనార్ధన వెంకటేశ్వర స్వామి మూల మూర్తులకు ఆలయ అర్చకులు చక్రాల ఆదిశేషు శర్మ, చక్రాల షణ్ముఖ శర్మ, నరసింహామూర్తి విశిష్ట పూజలు జరిపారు. వివిధ పుష్పాలతో ఉత్తర ద్వారాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనం కల్పించారు. . భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. లక్ష్మీనర సింహస్వామి అర్చకులు చక్రాల ఆదిశేషు శర్మ మాట్లాడుతూ మండలంలో ఉత్తర ద్వారం ఉన్న ఏకైక వైష్ణవ ఆలయం లక్ష్మీనారాయణ స్వామి ఆలయం ఒకటేనని గుర్తు చేశారు. ఈ పుణ్య ఏకాదశి పర్వదినాన కావించే వైకుంఠంలోనే శ్రీమహావిష్ణువు దర్శనం అపూర్వం నేత్రానంద దాయకం. శ్రీ మహావిష్ణువు ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకుంటే సర్వపాపాలు పోయి, సకల సంపదలు, అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంగదాల కృష్ణయ్య, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# స్టడీ టూర్‌కి తీసుకెళ్లండి కమిషనర్ సార్ !





**కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆవేదన**

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : మా పదవి కొన్ని నెలల్లో అయిపోతుంది స్టడీ టూర్ కి తీసుకెళ్లండి కమిషనర్ సార్, టూర్ కి తీసుకెళ్లలేనప్పుడు గతంలో జరిగిన కౌన్సిల్ సమావేశం అజెండాలో ఎందుకు పెట్టారని, ఇప్పుడెందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు పట్టణంలోనే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ సమావేశం జరిగింది. ముందుగా అజెండాలో పెట్టినటువంటి పనులను అధికారులు చదివి వినిపించారు. కొందరు కౌన్సిలర్లు వివిధ సమస్యలపై ఘాటుగా గలమెత్తారు. అనేక కాలనీలలో కుక్కల పందుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎంతో ఆదర్శంగా ఉండాల్సిన మున్సిపాలిటీ చెత్త, పారిశుధ్యం సమస్యలతో నిండుకొని చాలా అధ్వానంగా తయారైందని అన్నారు. అభివృద్ధి పనులు చేయడంలో అధికారులు ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనిని మానుకొని అభివృద్ధికి అడుగులు వేయాలని కోరారు. కసాపురం రోడ్డులోని అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా ఉన్నటువంటి రోడ్డులో డ్రైనేజీ నీరు లీకై తాగునీరు లోకి వస్తున్నాయని వాటిని ఎలా తాగాలని ప్రశ్నించారు. పనులు తొందరగా చేసే కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలని బిల్లులు పడటం లేదని సాకులు చెప్పి పనులు చేయని కాంట్రాక్టర్లకు అప్పగిస్తే పనులు ఎలా జరుగుతాయని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను నియమించడంలో అనేక అవకతవకులు జరుగుతున్నాయని, వారి నుంచి డబ్బులు తీసుకొని ఉద్యోగాలకు నియమించినట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. గతంలో జరిగిన పంపింగ్ మోటర్ల దొంగతనం ఏమైందని దాని గురించి ఇంతవరకు ఊసే లేదని ఈ విషయాలను వదిలేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టడీ టూరు గురించి కొందరు కౌన్సిలర్లు అడుగుతున్నప్పుడు కమీషనర్ కోపంగా ఉండడంతో కొంచెం నవ్వండి కమిషనర్ సార్ అని అనడంతో కౌన్సిల్ సమావేశంలో అందరూ నవ్వుకున్నారు.

**కమర్షియల్ మీటర్ కనెక్షన్స్ ను రెసిడెన్సిగా మార్చేసిన వైనం**


**అక్రమ వసూళ్లకు బినామీలుగా పలువురు లైన్మెన్లు**

**మూడు పూలు ఆరు కాయలుగా రోజువారి విధులు**

**ఫుల్ కలెక్షన్ కేరాఫ్ అవినీతి అక్రమాలు**

**అధికారి తీరుపై సర్వత్ర విమర్శలు**

# మారని ప్రసాద్














**ఉన్నతంగా ఉన్నత అధికారులు, ప్రజానీకం ఛీ కొట్టిన ఆ అధికారి తీరులో మార్పు రాలేదంట. ఈ అధికారి అవినీతి అక్రమాలు గతంలో తారాస్థాయికి చేరడంతోనే సస్పెండ్ కూడా అయ్యాడనీ సమాచారం. అయితే ఇప్పటికైనా ఆయనలో మార్పు వచ్చిందా అంటే తాను డబ్బిస్తే ఉన్నతాధికారులు తీసుకున్నంతకాలం తనలో కూడా మార్పు రాదంటూ చమత్కారాలు చేస్తున్నాడు.**

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : అనంతనగరం బళ్లారి బైపాస్ రోడ్ లో ఉన్న ఆ విద్యుత్ కార్యాలయాన్ని ఈ అసిస్టెంట్ ఇంజనీర్ అవినీతి అక్రమాల మాయం గా మార్చాడన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. డి3 విద్యుత్ శాఖలో ఎస్టిమేషన్ మొదలు ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి మరి వసుళ్ల దందా చేస్తున్నాడని తెలిసింది. విద్యుత్ పోల్ ఎత్తాలన్నా, ట్రాన్స్ఫార్మర్ బిగించాలన్నా, ఆఖరికి ఎస్టిమేషన్ వేయాలన్న ఆయనకు అందాల్సినవి అందితేనే ఆ ఫైల్ ముందుకు కదులుతుందట. ఏదైనా సరే ఏ పనైనా సరే పైసా లేనిదే ఫైలు మాత్రం ముందుకు కదలదు అన్నట్లుగా బళ్లారి రోడ్డులోని పవర్ కార్యాలయంలో ఆ ఏఈ ప్రసాద్ పరిస్థితి తయారైందని తెలిసింది. ఇదే కాదు సంస్థకు ఆదాయం రావాల్సిన చోట కూడా కన్నం పెడుతూ తన బ్యాంకు ఖాతలో నిల్వలు పెంచుకుంటున్నాడని తెలిసింది. అయితే గతంలో సస్పెండ్ అయిన ఈ అధికారిలో మార్పు రాకపోవడం, రోజువారి విధులు మూడు పూలు ఆరు కాయలుగా వ్యవహారం నడుపుతూ ఉండడం విశేషం. అయితే ఇక ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థాయి అధికారులు దృష్టి పెట్టి అక్కడి అవినీతిని కట్టడి చేయాలని, దీంతోపాటు అదే శాఖ ఉన్నతాధికారులు కూడా ఇతని వ్యవహారంపై నిశిత పరిశీలన చేయాలని పలువురు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావనికు సన్మానం..

**ఘన వీడ్కోలు పలికిన నగరపాలక సంస్థ సిబ్బంది**





అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ప్రస్తుతం అనంతపురం నగరపాలక సంస్థ లో డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహించి పార్వతీపురం మునిసిపల్ కమిషనర్ గా బదిలీ పై వెళ్తున్న డాక్టర్ పావని కి నగరపాలక సంస్థ కమిషనర్ ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం అన్ని విభాగాల అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికా రు. కార్యక్రమములో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎస్.ఈ రాజశేఖర్, ఈ ఈ చంద్రశేఖర్, డి ఈ సత్య చంద్రశేఖర్ వెంకటసుబ్బయ్య టౌన్ ప్లానింగ్ అంజలి మురళి రెవిన్యూ దేవ శంకర్ పెద్దక్క రఘునాథరెడ్డి రెవెన్యూ సెక్షన్ రాంబాబు నల్లప్ప అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**ఉరవకొండ సిఐ మహానంది**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం 2026 వేడుకలను ప్రతి ఒక్కరూ సామరస్యంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఉరవకొండ సిఐ మహానంది తెలిపారు. మంగళవారం సిఐ మహానంది విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అల్లర్లు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని చెప్పారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాల్లో తిరగరాదని గుర్తు చేశారు. పట్టణంలో 2025 డిసెంబర్ 31వ తేదీ రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ ఉంటుందని, ఆ సమయంలో ఎవరైనా మద్యం తాగి మోటార్ సైకిల్ నడుపుతూ పట్టుబడితే వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపితే అక్కడ రూ.10వేల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు స్పోర్ట్స్ బైక్ మీ పిల్లలకు ఇచ్చి కొత్త ఏడాది వేడుకలకు పంపవద్దని తెలిపారు.



## 'నేటి దిన పత్రిక సూర్య' క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్..

**అనంతపురం కలెక్టరేట్, మేజర్ న్యూస్** .. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ.. గత 19 సంవత్సరాలుగా జర్నలిజంలో నూతన ఆవిష్కరణలతో లక్షలాదిమంది పాఠకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సరం క్యాలెండర్ ని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో సూర్య శైలి భిన్నమైనదని, మంచి కథనాలు వార్తల ద్వారా పాఠకులకు మరింత చేరువ కావాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ రిపోర్టర్ వేణుగోపాల్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆ నిర్వహించారు. మండల పరిధిలోని ఏ కొత్తపల్లి గ్రామంలో వెలసిన సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం, తుమ్మల కొండ శ్రీ వెంకటేశ్వర స్వామిదేవాలయం, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పూజారులు పూజలు నిర్వహించారు. స్వామివార్లను వివిధ రకాల పుష్పాలతో లైట్లుతో వెలుగులు నింపారు. మండల ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో భారీగా ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకున్నారు. అనంతరం వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు పంచామృత తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు శ్రీ కోదండరామ స్వామి దేవాలయం శ్రీ చౌడేశ్వరి దేవాలయం పొట్ట పురుషోత్తం రెడ్డి ,తుమ్మలకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చింత శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా ఆలయాలను శుభ్రపరిచి కర్ణాటక బెంగళూరు నుండి వివిధ రకాల పుష్పాలను వివిధ రకాల లైట్లు తెప్పించి స్వాములవారికి నూతన వస్త్రాలు ధరించి విచ్చేసిన భక్తాదులకు స్వాములు వారు ప్రత్యేక అలంకరణలతో దర్శనమిస్తారని వారు పేర్కొన్నారు.

## పాలిటెక్నిక్ లో ప్రతిభ చాటిన పావని



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని గుండువారిపల్లి పంచాయతీ గాజులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమార్తె పావని పాలిటెక్నిక్ లో రెండవ సంవత్సరం మూడో సిమ్ లో పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులు గాను 922 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురు హిందూపురం ఉమెన్స్ పాలిటెక్నికల్ కళాశాలలో చదువుతుందని, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న వడ్డెర నాయకులు పావనిని అభినందించి స్వీట్లు తినిపించారు. అదే విధంగా మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## కన్నులపండువగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పలు దేవాలయాల్లోనూ వైకుంఠ ఏకాదశివేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ప్రతి సంవత్సరం జరిగే వైకుంఠ ఏకాదశిలో భాగంగా మంగళవారం ఉత్తరాయన ద్వారంలో దేవాలయాలలో ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని రామాలయం, నరసింహాస్వామి ఆలయంలో అనేకమంది భక్తులు ఉత్తరాయణ ద్వార%శీ% దర్శనాన్ని పొందారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# దాబాల దాబులు





దాబాల దాబులు హద్దులు మీరుతున్నాయి.
కేవలం రెస్టారెంట్‌కు మాత్రమే అనుమతి తీసుకుని యదేచ్ఛగా మద్యపానానికి అనుమతిస్తున్నాయి.




యదేచ్ఛగా మద్యపానానికి అనుమతి..

చోద్యం చూస్తున్న ఇటుకలపల్లి రూరల్ పోలీసులు..

పాంప్లెట్లు ముద్రించి మరీ 31 వేడుకలకు ఆహ్వానం...














**అనంతపురం మేజర్ న్యూస్**

డిసెంబర్ 31 లక్ష్యంగా ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజీ వాలా, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్, స్పైసి ప్యారడైజ్, జోత్స్న, హైవే లోని నమస్తే బాబాయ్, పవర్, కలెక్టరేట్ వద్దనున్న హెచ్ ఆర్ డాబా తదితర దాబాలలో విచ్చలవిడిగా మద్యపానం సాగుతోంది. సోషల్ మీడియాలో రీల్స్ చేయడమే కాకుండా పాంప్లెట్లు ముద్రించి మరి మందు బాబులకు ఎరవేస్తున్నాయి. సొంత మసాలాలు మోతాదుకు మించిన రంగులు నాణ్యతలేని మాంసంతో బిర్యానీలు అంటగట్టేందుకు ధరలను సైతం తగ్గిస్తుంటాయి. ఏ ఏ డాబాల్లో మద్యపానం జరుగుతోందో పోలీసులకు తెలియదు కాదు. అయినప్పటికీ ఎందుకో మరి డాబాల్లో మద్యపానాన్ని అరికట్ట లేకపోతున్నారు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా ఈ డాబాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.






## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

### – భక్తులతో కిక్కిరిసిన పలు దేవాలయాలు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా పలు దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. దీంతో దేవాలయాలు కిక్కిరిశాయి. నల్లమాడ లో శ్రీ రామాలయం, షిరిడి సాయిబాబా ఆలయం, శివాలయం, రాగాని పల్లి శివాలయం లోని ఉత్తర దిశలో ఉన్న ద్వారాలు తెరవడం చేత భక్తాదులు కాయ కర్పూరం సమర్పించి నిర్వహించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగానే దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అంతేకాకుండా కదిరి ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి మండలం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది. దీంతో భక్తులు తమ ఇష్టదైవాలను భోజన నిర్వహించుకుని నూతన సంవత్సర ములు అన్నింట సౌభాగ్యాలు కలగాలని భగవంతుని ప్రార్థించినట్లు భక్తుల కోరిక కోరినట్లు తెలిపారు.

## మూసిన దేవాలయం తలుపులు తెరిచి పూజలు జరిపిన విశ్వహిందూ పరిషత్



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం ప్రాంతంలో బొమ్మక్కపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం కు కొన్ని వివాదాల కారణంగా గత రెండు నెలలుగా నిత్య పూజా కైంకర్యాలు జరగకుండా నిలిపివేయడం జరిగింది. ఇది సరైన పద్ధతి కాదని, ఆలయ భక్తుల మరియు హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని చాలామంది భక్తులు దూర ప్రాంతాల నుండి విశ్వహిందూ పరిషత్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆలయ అర్చకులు, చుట్టుపక్కల గ్రామాల పెద్దలు, మరియు ఇరు వర్గాలు కోరడంతో విశ్వ హిందూ పరిషత్ చొరవ తీసుకొని వైకుంఠ ఏకాదశి పర్వదినాన గుడి తలుపులు తీయించి పూజా కైంకర్యాలకు అవకాశం కల్పించడమైనదని భక్తులందరూ యథావిధిగా అమ్మవారి దర్శనం చేసుకోవాలని, భవిష్యత్తులో ఎప్పుడూ కూడా దేవస్థానం తలుపులు ఎవరైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ వేయకుండా చూసుకోవలసిన బాధ్యత భక్తులు, చుట్టుపక్కల గ్రామాల పెద్దలు తీసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ తెలియజేశారు.

# చెత్త రహిత గ్రామాల లక్ష్యంతో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్



**ఎంపీడీవో సాయి మనోహర్.**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ధర్మవరం మండలంలో గ్రామాలను సంపూర్ణంగా పరిశుభ్రంగా తీర్చి దిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేక పారి శుధ్య కార్యక్రమం ను అమలు చేస్తున్నట్లు ధర్మవరం మండల అభివృద్ధి అధికారి సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం డిసెంబర్ 26 నుండి నుండి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త కుప్పల తొలగింపు, పాత చెత్త (లెగసీ వేస్ట్)ను పూర్తిగా నివారించడం, తడి%–%పొడి చెత్త వేర్పాటు, శాస్త్రీయ ఘన వ్యర్థాల నిర్వహణ, వర్మికంపోస్టు తయారీ, రహదారుల పక్కన ఉన్న పశువుల పేడ కుప్పల తొలగింపు, చెరువులు, కాలువలు వంటి నీటి వనరుల చుట్టూ పరిశుభ్రత చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా జనవరి 5వ తేదీన ప్రత్యేక గ్రామ సభ ను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభ యొక్క ప్రధాన అంశం "చెత్త రహిత గ్రామ పంచాయతీ గా ఉండనుందని, ఈ సందర్భంగా అర్హత సాధించిన గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని తెలిపారు. ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాలను సాధించవచ్చని వారు స్పష్టం చేశారు.

# ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరంలో 65 సంవత్సరాలు పైబడిన లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇంటి వద్దకు సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించేందుకు స్థానిక రేషన్ షాపులను విస్తృతంగా ఆర్డీవో మహేష్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా అర్హత గల వృద్ధ లబ్ధిదారుల గుర్తింపు విధానం, వారికి పీడీఎస్ బియ్యం ఇంటి వద్దకు చేరే విధానం తదితర అంశాలను ఆర్డీవో సమగ్రంగా పరిశీలించారు. అర్హత గల వృద్ధులకు వారికి కేటాయించిన పీడీఎస్ బియ్యం ఎటువంటి అసౌకర్యం లేకుండా, నిర్ణీత కాలంలో, క్రమబద్ధంగా ఇంటి వద్దకే అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పంపిణీ ప్రక్రియ తప్పనిసరిగా నిర్వహించాలని, వృద్ధులు రేషన్ షాప్‌కు రావడంలో ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పారదర్శకత, బాధ్యత, గౌరవంతో కూడిన సేవలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులు, రేషన్ షాప్ డీలర్లు, సిబ్బందికి ఆర్డీవో జారీ చేశారు. కేటాయింపు, పంపిణీ, లబ్ధిదారుల అంగీకారాలు, నిల్వల కదలికలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిత్యం నవీకరించాలని వారు తెలిపారు. మార్గదర్శకాల నుండి ఏవైనా విరుద్ధ చర్యలు లేదా రికార్డు నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొత్తం మీద ఇంటి వద్దకు బియ్యం పంపిణీ పథకం సంతృప్తికరంగా అమలవుతున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్‌స్టిటి, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

# జూడో లీగ్ పోటీల్లో సి.కె. పల్లి కేజీబీవీ విద్యార్థినుల ప్రభంజనం




**10 పతకాలు కైవసం**

చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్: అనంత పురం జిల్లా స్థాయి జూడో లీగ్ జోనల్ పోటీల్లో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థి నులు అద్భుత ప్రతిభ కనబ రిచారు. ఈ నెల 27, 28 తేదీలలో హిందూ పురం లోని ఎం.జి.ఎం క్రీడా మైదానం లో నిర్వహించిన ఈ పోటీల్లో చెన్నై కొత్తపల్లి విద్యార్థినులు పతకాల పంట పండించారు.విద్యార్థినులు వివిధ విభాగాల్లో పోటీ పడి మొత్తం 10 పతకాలను సాధించారు: బంగారు పతకాలు: 04,వెండి పతకాలు: 02,కాంస్య పతకాలు: 04పతకాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థినులను మండల విద్యాధికారి ప్రసన్నకుమార్ నాయుడు మండల విద్యాధికారి పాఠశాల సిబ్బంది ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రసన్నకు మార్ నాయుడు మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రాంత విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం గర్వకారణం. సరైన శిక్షణ, పట్టుదల ఉంటే జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించ గలరు" అని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యా యులు, వ్యాయామ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు అభినందించారు.

# సందడిగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు, ఆలయ దాతలు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణములోని శ్రీనివాస నగర్ లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శెట్టి జగదీశ్వర ప్రసాద్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, చెన్నం శెట్టి రమేష్ కుమార్, అర్చకులు మోహన్ స్వామి, రాజేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున రెండు గంటల నుండి రాత్రి వరకు భక్తాదులకు దైవదర్శనమును అవకాశం కల్పించారు. అర్చకులు వివిధ పూజలతో పాటు అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, స్వామివారిని వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం, ఆలయాన్ని అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఆలయంలో ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.

# పౌర హక్కులపై అవగాహన సదస్సు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పూలేరులో పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సును తహసీల్దార్ మారుతీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు హక్కులు భాధ్యతలు కల్పించిందని వాటి గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామచంద్ర, డిప్యుటీ యంపిడిఓ రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్, నాగరాణి డివిఎంసీ మెంబర్లు ఎస్ శ్రీనివాస్ నాయక్ మరియు డి ఉమాశంకర్ వారితో పాటు పూలేరు గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

## నూతన సంవత్సరం సందర్భంగా మా ప్రత్యేక విజ్ఞప్తి : ఎమ్మెల్యే పరిటాల సునీత



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు, ప్రజలకు పరిటాల కుటుంబ సభ్యులు ఒక విజ్ఞప్తిని తెలియ జేశారు. 2026 – నూతన ఆంగ్ల సంవత్సరం సంద ర్భంగా ప్రతి సంవత్సరం అనంతపురం, ధర్మవరం, వెంక టాపురంలో వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత వారం రోజుల క్రితం మా కుటుంబంలో చోటు చేసుకున్న తీవ్ర విషాద సంఘటన మీకు విదితమే. మా కుటుంబ సభ్యుడైన గుంటూరు రామాంజనేయులు అమెరికాలో అకాల మరణం చెందారు. ఈ సంఘటనతో మాతో పాటు మా కుటుంబసభ్యులంతా తీవ్ర విషాదంలో ఉన్నాము. కావున ఈ సంవత్సరం అనంతపురం, ధర్మవరం, వెంకటాపురంలో ఎక్కడా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం లేదు. దయచేసి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు గమనించాలని మా విజ్ఞప్తి. మీకు కలిగిన ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాం. అందరూ అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

## యోగి వేమరెడ్డి విగ్రహ ప్రతిష్టకు రూ.50వేలు విరాళం



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణం ఏర్పాటు చేస్తున్న యోగి వేమారెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కోసం బోయలపల్లి హరీష్ రెడ్డి రూ.50116లు విరాళం అందించారు. ఈ విరాళంను రెడ్డి సంఘం నాయకులకు కలసి వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆయనకు అనభినందనలు తెలియజేశారు. అలాగే పాలసముద్రంకు చెందిన జయచంద్ర రెడ్డి రూ.10వేలు విగ్రహం ఏర్పాటుకు నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం తరపున వారికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వర్థరెడ్డి, నాగభూషణరెడ్డి, వెంకట రంగారెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫారం చోరీ



బత్తలపల్లి మేజర్ న్యూస్ : స్థానిక ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయం వెనక భాగంలో ట్రాన్స్ పారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు విద్యుత్ శాఖ ఏఈ శివయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూఇండస్ట్ టవర్ సింగిల్ పేస్ నియంత్రికరణను గుర్తుతెలియని దొంగలు కిందికి పడేసి అందులో ఉన్న కాపర్ వైర్, ఆయిల్ ను చోరీ చేశారన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిందిగా కోరుచున్నాము ఏఈ శివయ్య తెలిపారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

**భక్తులతో నిండిపోయిన ఆలయాలు**





బత్తలపల్లి మేజర్ న్యూస్: ముక్కోటి ఏకాదశి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం తెల్లవారు జామున బత్తలపల్లిలోని వెంకటేశ్వర దేవాలయం, శ్రీ లలిత త్రిపుర సుందరి ఓంకారేశ్వర ఆలయం, మండలం పరిధిలోని దంపట్ల గ్రామంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో తెల్లవారుజామున నుంచి ఉత్తర ద్వారం గుండా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ముందుగా ఆయా దేవాలయాలు స్వామివారి మూలవిరాట్ లను పురోహితులు అలంకరించారు. అవునా స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం, చెన్నకేశవస్వామి ఆలయాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలు చేపట్టారు.

## ధర్మవరం చెరువులో గుర్తుతెలియని శవం లభ్యం



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం చెరువులో ఓ గుర్తు తెలియని శవం మంగళవారం లభ్యమైన. చెరువు మొదటి మరువ వద్ద 40 నుంచి 45 సంవత్సరాల లోపు వయస్సు గల శవం తేలి ఉండడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ శవాన్ని పరిశీలించి అద్భుత తెలియని వ్యక్తి పేరు , చిరునామా ఎవరికైనా తెలిసి ఉంటే ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కోరారు

## నేత్రదానం...



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పరోపకారార్థం శరీరం అన్న రీతిలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన శివైక్యమైన స్థానిక ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన చిలముకూరి రంగయ్య శెట్టి నేత్రాలను వారి కుటుంబీకులు మంగళవారం ఎల్విప్రసాద్ కంటి ఆసుపత్రికి డొనేట్ చేశారు. ఈ సందర్భం గా రంగయ్యశెట్టి కుటుంబీకులు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని అంతటి విలువైన నేత్రాలను మరణానంతరం నిరుపయోగం కాకుండా, దృష్టి దోషలోపం ఉన్నవారికి దృష్టిని అందించాలన్న కోరికతో నేత్రాలను అనంతపురంలోని ప్రాణదాత సామాజిక సేవాసంస్థ ఆర్గనైజర్ సుశీల్ కుమార్ కు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. సమాచారం అందుకున్న సేవా సంస్థ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య సిబ్బంది సహకారంతో సకాలంలో నేత్రాలను సేకరించడం జరిగిందన్నారు. సేకరించిన నేత్రాలను ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించి దృష్టి దోషం ఉన్న వారికి వాటిని అందివ్వడం జరుగుతుందన్నారు. సుశీల్ కుమార్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలు వీడి ఇతరులకు సాయం అందించాలన్న ఆలోచనతో ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా ఇటువంటి సేవా గుణాలను అవలంబిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య సిబ్బంది, దాత కుటుంబీకులు శ్రీధర్, స్వర్ణలత, రిత్విక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## వేమన సమాధి ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటారుపల్లి గ్రామం నందు మహాకవి యోగి వేమన సమాధిని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి, యోగి వేమన జీవిత చరిత్ర గురించి ఆలయ పీఠాధిపతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేమన జయంతి వేడుకలు నిర్వహణపై ఆలయ పీఠాధిపతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు దుశ్శాలువలతో ,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి పాల్గొన్నారు. అనంతరం కటారుపల్లి వద్దనున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయం లోని తరగతి గదులు, భోజనశాల, తాగునీటి సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి వారికి అందుకున్నటువంటి విద్యా సౌకర్యాలపై, భోజన సదుపాయాలు, పలు సౌకర్యాలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థి నుకు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయినీలు అందుబాటులో ఉన్నారా లేదా అని విద్యార్థినిలు అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న టువంటి వసతులను వినియోగించుకొని ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా విద్యార్థినిలు చదువుకోవాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అసిస్టెంట్ ఇంజనీర్ జయవర్ధన్ రెడ్డి

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** చిలమత్తూరు మండల విద్యుత్ శాఖ అధికారి వారి కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది అసిస్టెంట్ ఇంజనీర్ జయ వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాసి ప్రజల మన్నాన లు పొందిన సూర్య యజమాన్యానికి రిపోర్టర్లకు పాఠకులకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పాఠకులు నేటి దినపత్రిక సూర్య చిలమత్తూరు రిపోర్టర్ రుద్రేశ్ , సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కదిరి లక్ష్మీనారసింహుడిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ కదిరి పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని ఉత్తర గోపురంలో కొలువైన శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ రాక సందర్భంగా ఆలయ అర్చకులు,ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సాంప్రదాయ పద్ధతిలో కలెక్టర్‌ను స్వామి వారిని దర్శించుకొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ ఆశీర్వవచనాలు పలికి, తీర్థప్రసాదాలు అందించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనభాగ్యం తనకెంతో సంతోషంగా ఉందని, ఈ ఏడాది శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని, పాడి పంటలబాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆశీర్వదించాలని స్వామి వారినిప్రార్థించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ, ఆలయ ఈవో వెంకటేశ్వరరెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాపురంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు..

### కలియుగ దైవం వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు..





**మడకశిర రూరల్ న్యూస్:** మడకశిర మండల పరిధిలోని భీమరాయణపల్లి కి అతి చేరువలోని సరిహద్దు ప్రాంతమైన కృష్ణాపురంలో వెలసిన కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని నియమ నిష్టలతో ప్రత్యేక అలంకరణతో అర్చకులు అలంకరించి భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదిన పూజలు నిర్వహించారు.ఈ వైకుంఠ ఏకాదశికి స్వామివారి దర్శన భాగ్యం కోసం ఆశీస్సుల కోసం వేకువ జాము నుండి ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేశారు ఆలయానికి విచ్చేసిన భక్తులను ఆలయ కమిటీ సభ్యులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం కలిగించారు అనంతరం భక్తులకు అర్చకులు ఫల పుష్ప తీర్థ ప్రసాద వినియోగం జరిపించారు తదనంతరం కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని పురవీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వైపి,వెంకటపతి,సెక్రెటరీ,కస్తూరి రంగాచారి ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.22.80లక్షల విలువ చేసే 32 మోటార్ సైకిళ్లు స్వాధీనం

### ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు చాకచక్యంగా అరెస్టు - కళ్యాణదుర్గం పోలీసులు

### డీఎస్పీ రవిబాబు బృందానికి ప్రజల ప్రశంసలు

### జిల్లా ఎస్పీ జగదీష్ చొరవతో కేసులు చేదిస్తున్నాం - డీఎస్పీ రవిబాబు







**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రూ.22.80లక్షలు విలువ చేసే 32 ద్విచక్ర వాహనాలను, ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్నట్లు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పేర్కొన్నారు. పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు మేరకు కళ్యాణదుర్గం పోలీస్ డివిజన్ పరిధిలోని ఎన్నో కేసులను చేదిస్తున్నామని డీఎస్పీ పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు కర్ణాటకలోని పావగోడ, బొమ్మనహాల్ ప్రాంతాలలో ఈ ఇద్దరి ముద్దాయిలు పదుల సంఖ్యలో గతంలో కేసులు ఉన్నట్లు డిఎస్పి పేర్కొన్నారు. బోయ పాతన్న, కుందుర్పి మండలం, బోదపల్లి గ్రామం, ఎనుముల దొడ్డి పంచాయతీకి చెందిన వ్యక్తి అని, బోయ చిన్న బాబు, పాపంపేట అనంతపురం మండలం చెందిన వ్యక్తిగా గుర్తించామని డిఎస్పి తెలిపారు. ఈ ఇద్దరి ముద్దాయిలు కలిసి దొంగతనాలు, డూప్లికేట్ తాళాలు సహాయంతో పార్కింగ్ చేసిన వాహనాలను ఎత్తుకెళ్లడం, చేస్తున్నారని, 2017 సంవత్సరం నుంచి ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్నారని, బోయ పాతనపై గతంలో 20, ప్రస్తుతం 7 కేసులు, మొత్తం 27 ఉన్నాయని, అదేవిధంగా చినబాబుపై గతంలో 4, ప్రస్తుతం7 కేసులు మొత్తం 11 కేసులు ఉన్నాయని, ఈ ముద్దాయిలిద్దరూ జైలు జీవితం గడిపిన తర్వాత కూడా, పాత పద్ధతినే పాత అన్న అనే ముద్దాయి కొనసాగించాడని, వీరిద్దరూ కలిసి అనంతపురం, సత్యసాయి జిల్లాలో పావుగోడలో ద్విచక్ర వాహనాలు దొంగతనాలు పాల్పడ్డారన్నారు. దొంగలించిన మోటార్ సైకిళ్లను స్థానిక కందుకూర్ రోడ్ లోని కృషి విజ్ఞాన కేంద్రం ముందు ఉన్న పాత భవనం వద్ద దాచారని, అరెస్ట్ తర్వాత విచారణలో దాచిన 32 ద్విచక్ర వాహనాలను పట్టుకొని సీజ్ చేశామన్నారు. కోర్టు ద్వారా బాధితులకు అప్పగిస్తామని, ప్రజలు మీ వాహనాలను జాగ్రత్తగా భద్రపరచాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీరిని రిమాండ్ కి పంపిస్తున్నట్లు డిఎస్పి పేర్కొన్నారు. డీఎస్పీ రవిబాబు, సిఐలు నీలకంటేశ్వర, హరినాథ్, గణేష్, ఎస్సై నరేష్, ఎస్ఐ గంగాధర్, పోలీసులు కాజా, మంజు రాజేష్ ను ఇంత పెద్ద క్రైమ్ చాకచక్యంగా అంతర్రాష్ట్ర వాహన దొంగలించిన ముద్దాయిలను పట్టుకున్న కళ్యాణదుర్గం పోలీసులకు జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. పట్టణ ప్రజలు, పోగొట్టుకున్న వాహనదారులు, శభాష్ పోలీస్ అంటూ పోలీసులపై ప్రశంసజల్లులు కురిపించారు.



## ధర్మవరం రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి బుధవారం మృతి చెందారు. మంగళవారం 01.20గంటల సమయంలో ధర్మవరం రైల్వే స్టేషన్ నందు గల పార్సెల్ ఆఫీసుకు సమీపములో 45 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తు తెలియని వ్యక్తి స్పృహ తప్పి పడి వుండగా ధర్మవరం రైల్వే ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించగా సదురు వ్యక్తి మరణించినట్లు నిర్ధారించారు. మృతుడు ధరించిన బట్టలు లేత బూడిద రంగు షర్ట్, నీలం రంగు బనియన్, లేత నీలం రంగు ప్యాంట్ ధరించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసినచో ధర్మవరం రైల్వే పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది. ఎవరికైనా మృతుడు తెలిసినట్లయితే ధర్మవరం జి ఆర్ పి పోలీస్ సెల్ నెంబర్:o91 8978656463, 9951 325345 ఫోన్ చేయాలని రైల్వే పోలీసులు కోరారు.

### ఉత్తర ద్వార దర్శనం

# సర్వ పాపహరణం

**పెన్నోబులేసుని దర్శనానికి పోటెత్తిన భక్తులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నోహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి దర్శనార్థం భక్తులకు ముక్కోటి ఏకాదశి పర్యవేక్షణ అధికారి మల్లికార్జున ప్రసాద్, దేవాలయ కార్య నిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు దేవాలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు విష్ణు స్వరూపుడైన నరసింహ స్వామిని ఉత్తర ద్వార దర్శనార్థం భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం వేకువ జామునే నిత్య కైంకర్యాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ఉత్తర ద్వారం వద్ద కొలువు దీర్చారు. నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తజనం పోటెత్తారు. ఉత్తర ద్వారా దర్శనం అనంతరం భక్తులు స్వామివారి మూలమూర్తుని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకొని, స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. తదుపరి దిగువన వెలసిన ఉద్భవలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని భక్తులు అమ్మవారి దీవెనలు తీసుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా నరసింహ స్వామి ఉత్తర ద్వారా దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, రాఘవేంద్ర, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**ముక్కోటి ఏకాదశి విశిష్టత :** సూర్యుడు ఉత్తరాయానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారు. సూర్యుడు ధనుస్సురాశిలో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం కొరకు జరిగే సమయం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. అదే రోజున వైకుంఠ వాకిళు తెరుచుకొని ఉంటాయని, వైష్ణవ ఆలయాల్లో గల ఉత్తర ద్వారం ద్వారా భక్తులు భగవంతుని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన మహావిష్ణువు గరుడ వాహనదారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తారని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశి రోజున స్వామిని దర్శించుకుని ఉపవాసం ఆచరిస్తే స్వర్గం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## ఆసుపత్రిలో ప్రైవేటు దందా..

**నాడి పట్టకుండానే బయటికి పంపిస్తున్న వైనం**

**కొరవడిన పర్యవేక్షణ..సిబ్బంది ఇష్టారాజ్యం...**




అనంతపురం, మేజర్ న్యూస్, నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రైవేటు అంబులెన్సుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బంది ప్రైవేటు అంబులెన్స్ వారితో ములాఖత్ అయిన నేపథ్యంలో వారి వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో ఇక్కడి వైద్యుల పాత్ర పై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైద్య సేవలను అందించాల్సిన వైద్యులు కనీసం నాడి కూడా పట్టకుండానే బయటి ఆసుపత్రులకు తరిమేస్తున్నారని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇటీవల నగర శివారు ప్రాంతంలో ఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని నగర శివారు ప్రాంతంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యాన్ని పొందండి అంటూ ఇక్కడి ఉన్నతాధికారి అయిన వైద్యుడు సూచించాడు. దీంతో వారు తప్పని పరిస్థితుల్లో ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇలాంటి సంఘటనలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నాయి. వీరికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బంది పూర్తి సహకారం అందిస్తుండడంతో ఈ వ్యవహారంతో ఆసుపత్రి ప్రాంగణంలో ఇటీవల కాలంలో అంబులెన్స్ యూనియన్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఆసుపత్రి ప్రాంగణంలో ఘర్షణలకు దిగుతున్నారు. ఈ వ్యవహారం ఇప్పటికే పోలీస్ స్టేషన్ తో పాటు జిల్లా ఎస్పీ దృష్టికి కూడా వెళ్లింది. వారు సామరస్యంగా వ్యవహరించుకుంటూ మొత్తం వ్యవహారాన్ని చక్కదిద్దేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిన సంబంధిత వారు వినకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**కొరవడిన పర్యవేక్షణ..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఇటీవల కాలంలో బాధ్యతలు స్వీకరించిన కొంతమంది అత్యంత దౌర్భాగ్యమైన పరిపాలన కారణంగా ఆసుపత్రి వ్యవహారం పూర్తిగా రచ్చకెక్కింది. పాలనలో కనీస అవగాహన లేని అధికారులు ఇక్కడ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేశారు. ఓ అధికారి రెండు నెలలు సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన ఏ ఒక్క రోజు కూడా సంబంధిత విభాగాలను పరిశీలించిన దాఖలాలు కూడా లేవు. అనంతపురం అంటేనే భయపడే పరిస్థితి దాపురించిందని విమర్శిస్తున్నారు. అబ్బో అనంతపురం అనే భయపడే స్థాయికి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అధికార వ్యవహారం ఇందుకు ప్రధాన నిదర్శనమని విమర్శిస్తున్నారు. అంబులెన్స్ వ్యవహారంపై తగిన చర్యలు తీసుకుని సమస్యను సర్దుమనిగేలా చేయాలని కోరుతున్నారు.

## నేరాల నియంత్రణకు సాంకేతికతను వినియోగిస్తాం..

**వారధి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్తాం..**

**శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ..**



**పుట్టపర్తి, మేజర్ న్యూస్: –** శ్రీ సత్యసాయి జిల్లాలో నేరాల నియంత్రణకు సాంకేతికతను వినియోగిస్తామని ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాని తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకున్నామని అందులో భాగంగా నైట్ విజన్ మరియు డే విజన్ డ్రోన్ ల ద్వారా పటిష్టమైన పెట్రోలింగ్ తో నేరస్థుల కదలికలను గుర్తించడం , ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా రక్షణ చట్టం గురించి అవగాహన కల్పించి సీసీ కెమెరాలు వినియోగాన్ని పెంచుతామన్నారు. పాత కేసులలో పాల్గొన్న వారిపై, వారు పాల్గొన్న నేరాల తీవ్రతను బట్టి జిల్లా బహిష్కరణ వేటు వేయడం, అవసరమైతే పిడి యాక్ట్ ప్రయోగించడం ద్వారా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే విధంగా చూస్తామన్నారు. 2025 ఏడాదిలో నేరాల నమోదు రెండు శాతం పెరిగిందన్నారు.

ఈ ఏడాదిలో జరిగిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి తో పాటు పలువురు గవర్నర్లు, ముఖ్యమంత్రులు పాల్గొన్న వేడుకలను విజయవంతం చేయడం జరిగిందన్నారు. ధర్మవరం సబ్ డివిజన్ కు ఈ ఏడాది ఏబిసిడి అవార్డు రావడం గర్వకారణం అన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా కఠిన చర్యలు: – నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి నేరానికి పదివేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష, పునరావృత నేరాలకు 15000 జరిమానా లేదా రెండు సంవత్సరాల శిక్ష తోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేసి, డ్రంక్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీజే లు ఏర్పాటుచేసి శబ్ద కాలుష్యం సృష్టించడం, మద్యం సేవించి గొడవలకు దిగడం, రహదారులపై కేక్ కట్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఇష్టా రీతిన రీల్స్ పోస్ట్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## 2025లో సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్‌హిట్

**- ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన లబ్దిని వివరించిన ఎమ్మెల్యే కందికుంట**



**కదిరి, మేజర్‌న్యూస్ :** 2025 సంవత్సరంలో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన లబ్దిని, రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసినమీడియా సమావేశంలో వెల్లడించారు. ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి సూపర్‌హిట్ కొట్టామని పేర్కొన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకొనే ప్రతి విద్యార్థి ఖాతాల్లో రూ. 15వేలు చొప్పున రాష్ట్రంలోని 67.25లక్షల మంది పిల్లల తల్లుల ఖాతాల్లో రూ. 10090కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని ఆగష్టు 15(భారత స్వాతంత్ర్య) దినోత్సవం రోజున ప్రారంభించామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని ఇప్పటి వరకు 3.25కోట్ల మంది బస్సుల్లో ప్రయాణించారని, ఈ పథకం కోసం రూ. 1144కోట్లు ఖర్చు చేశామన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద ఇప్పటి వరకు రెండు విడతలుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని, రాష్ట్రంలోని 46లక్షల మందికి రూ. 6310కోట్లు ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. దీపం×2 పథకం కింద ఏడాదికి మూడు సిలెండర్ల ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని, ఈ పథకానికి 2684కోట్లు చెల్లించామని, ఎన్టీఆర్ సామాజిక భరోసా ఫించన్ల పథకానికి ఇప్పటి వరకు రూ.50వేలకోట్లకు పైగా ఖర్చు చేశామని, ఏడాదికి దాదాపు రూ.33వేల కోట్లు ఫించన్లకు ఖర్చుచేయడం జరుగుతోందని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇన్నివేల కోట్లు ఇచ్చిందలేదని, దేశ చరిత్రలో ఇదో రికార్డు అని ఎమ్మెల్యే తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 15వేలు చొప్పున ఇవ్వడం జరుగుతోందని, రాష్ట్రంలోని 2.90 లక్షల మందికి రూ.490కోట్లు వారి ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. అన్నాక్యాంటిన్ల నిర్వహణతో దాదాపు 4కోట్ల మందికి భోజనం కల్పించామని, ఇప్పటి వరకు రూ. 204కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం రూ. 3670కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, ఇమాం-మౌజన్లకు గౌరవ వేతనం ఏడాదికి రూ. 90కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందని, ఆ వర్గాల్లో ఎక్కడా వ్యతిరేకత అనేది లేదన్నారు. కల్లుగీత కార్మికులకు 10శాతం మద్యం షాపులను కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి 16వేల మందికి టీచర్ల నియామకాలు చేపట్టామని తెలిపారు. ఇల్లులేని పేదలకు పట్టణాల్లో రెండుసెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి కావడం జరిగిందని తెలిపారు. వందరోజుల్లోనే హంద్రీనీవా విస్తరణ, చెరువులకు, ప్రాజెక్టులకు నీటిని నింపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ అస్తవ్యస్తమైందని దానిని తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెట్టారన్నారు. అలాగే పల్లె పండుగ ద్వారా గ్రామీణ రహదారులు నిర్మించామని, రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలు నిర్వహించి, చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని చాలా గిరిజన తండాలకు రహదారులు నిర్మించామని తెలిపారు. నియోజకవర్గంలో 4జి నెట్‌వర్క్ ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి ప్రజలు తీసుకొచ్చారని, ఇదే విషయమై జిల్లా కలెక్టర్‌తో చర్చించానని, ఫేస్-కింద2 నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు 4జి నెట్ వర్క్ కోసం మరో ఆరు నెలల ఓపిక పట్టాలని, ఆపై అన్ని గ్రామాలకు 4జినెట్‌వర్క్ పూర్తి స్థాయిలో అందుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని మండలాల్లోని చెరువులకు హంద్రీనీవా పథకం ద్వారా నీటిని నింపామని తెలిపారు. ఇలా రాష్ట్రంలో 2025సంవత్సరంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ కొట్టిందని ఎమ్మెల్యే తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి: వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు



తాడిమర్రి మేజర్ న్యూస్:- మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నిడిగల్లు, ఆత్మకూరు, పిన్నదరి గ్రామాల్లో ఉన్న విష్ణు స్వరూపమైన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని స్వామివారి దర్శనానికి పోటెత్తారు. నిడిగల్లులోని ప్రసిద్ధ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారి ఉత్తర ద్వారం (ఉత్తరం వాకిల) ద్వారా దర్శనం చేసుకోవడానికి భక్తులు విశేష ఆసక్తి చూపించారు. ఈ పవిత్ర రోజున ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే పాప విముక్తి కలిగి, కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసంతో భక్తులు దీర్ఘ క్యూలైన్లలో నిలబడి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ప్రార్థించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకార సేవలు ఘనంగా నిర్వహించారు. చెన్నకేశవ స్వామిని ప్రత్యేక పుష్పాలంకరణతో శోభాయమానంగా అలంకరించారు. ఉదయం నుంచే విష్ణు సహస్రనామ పారాయణం, ఏకాదశి వ్రత కథా ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పండుగ వాతావరణం నెలకొంది. గ్రామాల్లో భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి, హరిభజనలు, భక్తిగీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీలు, గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. మొత్తంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆడిమర్రి మేజర్ న్యూస్ మండలంలో భక్తి భావంతో కూడిన పండుగ వాతావరణం నెలకొని, చెన్నకేశవ స్వామి ఆలయాలు భక్తుల జయజయధ్వానాలతో మార్మోగాయి.

## ఉత్తమ టిడిపి కార్యకర్తలకు అవార్డు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా పనిచేసిన వారిని కేంద్ర అమరావతి టిడిపిపార్టీ కార్యాలయం గుర్తించి ఉత్తమ కార్యకర్త అనే మెమెంటో ను మంగళవారం ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో ఎంపికైన వారికి టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో రూరల్ టిడిపి నేతలు అందజేశారు . మండలం పరిధిలోని దాదాపు 22 మంది కి అందజేశారు.. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు స్థానం కచ్చితంగా ఉంటుందని వారు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షులు,బూత్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఉత్తమ కార్యకర్తలు మాట్లాడుతూ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పార్టీ ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా మొదటి స్థానం వచ్చేలా ప్రయత్నం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గొట్లూరు సహకార సంఘం చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల కన్వీనర్ లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి, తెలుగు మహిళా నాయకులు వెంకట లక్ష్మమ్మ, ఏలుకుంట్ల రమణ ,మోపూరి రామ్మోహన్, తిరువీధుల రవీంద్ర, పోతుకుంట రవి, భాస్కర్ రెడ్డి,మల్లేనిపల్లి చంద్ర, గొట్లూరు చిరంజీవి, అమరేంద్ర, ఐ టి డి పి రాము, నారా పురుషోత్తం , తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన తెదేపా నాయకులు

**30 మంది లబ్ధిదారులకు15.78 లక్షలు విలువగల చెక్కులు పంపిణీ**



శ్రీ సత్య సాయి ప్రతినిధి డిసెంబర్ 30 మేజర్ న్యూస్ లిబిధర్మవరం నియోజకవర్గ పరిధిలో గల ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవలో లేని పలు రకాల జబ్బులకు ప్రైవేట్ఆస్పత్రిల్లో చికిత్సలు పొందిన వారికి పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు తెదేపా నాయకులు అందజేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 30మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ" 15.78 లక్షల రూపాయల విలువైన చెక్కులను ధర్మవరం పట్టణం ఎర్రగుంటలో గల తెదేపా కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలో లేని కొన్ని జబ్బులకు సకాలంలో వైద్యం అందక చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎప్పుడు లేని విధంగా చాలామందికి ఈ సాయం అందిందని తెదేపా నాయకులు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ సాయం అందిస్తున్నట్లు తెదేపా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్, పరిసే సుధాకర్, సంధ రాఘవ, ఫణి కుమార్, నాగూర్ హుస్సేన్, కేసు గళ్ళ శ్రీనివాసులు, చింతపులుసు పెద్దన్న, తలారి వెంకటలక్ష్మి, ముత్తుకూరు బిబి, చట్టాట లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- ఏబీవీపీ**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 44వ రాష్ట్ర మహాసభలలో విద్యారంగ స్థితి సమస్యలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల స్థితి, రాష్ట్ర స్థితి మీద తీర్మానాలను ప్రవేశపెట్టి విద్యార్థుల మధ్యలో ఆమోదించారని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి వాల్మీకి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు దారుణంగా ఉన్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని తెలిపారు. తీర్మానాలలో ఉన్న డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని స్థానిక పద్మావతి మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో కోరారు.సమావేశంలో ఏబీవీపీ నాయకులు విష్ణు, గణేష్, చరణ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు



రామగిరి మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా రామగిరి మండలంలో ప్రఖ్యాతి గాం చిన నసనకోట తిరుమల తిరుపతి దేవస్థానం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రామగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహావిష్ణువు ముక్కోటి దేవతలతో కలిసి భూమిపైకి వచ్చే పుణ్యదినం ముక్కోటి ఏకాదశి. ఈ రోజున వైకుంఠం ద్వారాలు తెరుచుకుంటాయి. భక్తులందరికీ ముక్కోటి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సైన్యం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు, కట్టుబడి రామాంజనేయులు, సుధాకర్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

## రెండు రోజులపాటు మంత్రి పర్యటన



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గం లో డిసెంబర్ 31, జనవరి ఒకటో తేదీన పర్యటిస్తున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. బుధవారం ఉదయం 10:30 నిమిషాలకు %-% ముదిగుబ్బ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం భవనాన్ని ప్రారంభిస్తారు.ఉదయం 11:10 నిమిషాలకు ముదిగుబ్బ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:00 గంటలకు రామస్వామి తండాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.మధ్యాహ్నం 12:45 నిమిషాలకు రామస్వామి తండాలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, హెల్త్ %డ% వెల్నెస్ సెంటర్లని ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 03:30 నిమిషాలకు రాళ్లనంతపురం %-% కోడవండ్లపల్లి రహదారిపై కె ఎం 8/2-8 వద్ద పునర్నిర్మించిన ఎత్తైన కాజ్వే వంతెనను ప్రారంభిస్తారు.జనవరి 01ఉదయం 09:00 గంటలకు ధర్మవరం శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆలయంలో వ్రత మండపం మరియు యాగశాలకు శంకుస్థాపన చేస్తారు.ఉదయం 10:30 నిమిషాలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటారన్నారు.

## ఆర్డిటి జిల్లా బాలికల హాకీ లీగ్ విజేతలుగా గొట్లూరు హైస్కూల్ జట్టు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:ఆర్ డి టి జిల్లా బాలికల హాకీ లీగ్ పోటీల్లో మండల పరిధిలోని గొట్లూరు హైస్కూల్ విద్యార్థులు విజేతలు కావడం జరిగిందని హెడ్మాస్టర్ జగన్నాథం, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ఈనెల 27వ తేదీ అనంతపురం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన జిల్లా ఆర్డిటి అండర్ 14 బాలికల హాకీ లీగ్ నందు మా పాఠశాల బాలికల విద్యార్థులు విన్నర్ గా రాణించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఫైనాన్స్ నందు గడేకల్ జట్టు మీద 4-0 గోల్స్ తేడాలో ఘనవిజయం సాధించి జిల్లా విజేతగా రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టరు, పిడి తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రిషి విద్యాలయ విద్యార్థులకు గ్లోబల్ స్థాయి వేదిక

**- కేరళ డిజి ఫెస్ట్‌కు హాజరు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ రిషి విద్యాలయ పాఠశాలలో యూకేకు చెందిన ప్రముఖ సంస్థ సైబర్ స్క్వేర్ ఆధ్వర్యంలో డిజిటల్ ఫెస్ట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకతను మరింత పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించారు. ఈ డిజిటల్ ఫెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన రిషి విద్యాలయ విద్యార్థులు సిరి, పవన్ భర్గవ్, దివేశ్, నిహాస్వి, బింబ మోహిత్, జశ్వంత్, తన్వి ప్రియ, పంకజ్ ఏఐ / రోబోటిక్స్, షార్ట్ ఫిల్మ్, వెబ్ డిజైనింగ్, టెక్ టాక్ వంటి పోటీలలో పాల్గొనడానికి 2026 జనవరి 3వ తేదీన కేరళ రాష్ట్రంలోని కన్నూర్‌లో జరగనున్న గ్లోబల్ ఇండియన్ డిజిటల్ ఫెస్ట్‌కు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల , డీన్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణ్ స్వరూపా ,సీఎఏఓ రవీంద్ర , వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి , ఏఓ రంగా రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, ఈ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్డిటి హాకీ లీగ్ పోటీలలో విజేతలు.

**-ఆర్డిటి జిల్లా బాలికల హాకీ లీగ్ పోటీల్లో విజేతలు గొట్లూరు హైస్కూల్ విద్యార్థులు.**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:ఆర్ డి టి జిల్లా బాలికల హాకీ లీగ్ పోటీల్లో మండల పరిధిలోని గొట్లూరు హైస్కూల్ విద్యార్థులు విజేతలు కావడం జరిగిందని హెడ్మాస్టర్ జగన్నాథం, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ఈనెల 27వ తేదీ అనంతపురం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన జిల్లా ఆర్డిటి అండర్ 14 బాలికల హాకీ లీగ్ నందు మా పాఠశాల బాలికల విద్యార్థులు విన్నర్ గా రాణించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఫైనాన్స్ నందు గడేకల్ జట్టు మీద 4-0 గోల్స్ తేడాలో ఘనవిజయం సాధించి జిల్లా విజేతగా రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టరు, పిడి తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు,



# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..!








**- పట్టణ పురవీధుల్లో విహరించిన చింతల రాయుడు..**
**- గోవింద నామస్మరణతో బారులు తీరిన భక్తులు**
**- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, చైర్మన్**

తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతల రాయుడుని, ఆనందవల్లి అమ్మవారిని అర్చకులు తెల్లవారుజామున నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక పుష్పాలంకరణలో సుందరీకారంగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులను అలరించింది.

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వారం లో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని, మోక్షం లభిస్తుందని భక్తుల గట్టి నమ్మకం. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తెల్లవారుజామున నుంచే భక్తులు స్వామిని భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. దేవాలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం పులకరించింది.స్వామివారి దర్శనం అనంతరం తిరుమల లడ్డు ప్రసాదం వితరణ చేశారు. పట్టణ పురవీధుల్లో చింతల రాయుడు గరుడ వాహనంపై విహరించారు.ఈవో రామాంజనేయులు,ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో భక్తులకు దర్శనం కల్పించారు.

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పట్టణ సీఐ ఆరోహణరావు, రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సైలు గౌస్, దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చింతల రాయుడిని దర్శించుకున్నారు.స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులతో ఎమ్మెల్యే ముచ్చటించారు.

# కేసులకు భయపడం.. అడుగు ముందుకే పడుతుంది..

**పోలీస్ స్టేషన్లను కూడా పీపీపీ విధానంలోకి మార్చారా.. చంద్రబాబు**
**ప్రభుత్వం, పోలీసుల తీరుపై రమేష్ గౌడ్ ఆగ్రహం**
**నూతన సంవత్సరం నుంచి అయినా పోలీసులు మారాలి**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో పరిస్థితులను చూస్తుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్ స్టేషన్లను కూడా పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేసినట్టు ఉందని.. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ అన్నారు. అనంతపురం నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం మీద ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు, న్యాయ విభాగం నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గుల్జార్ పేటలో రోడ్డు విస్తరణలో టీడీపీ జెండా దిమ్మెను తొలగిస్తే.. అక్కడున్న వైసీపీ కార్పొరేటర్ కుమారుడు దాదును స్టేషన్ కు తీసుకెళ్లారన్నారు. దీనిపై దాదు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తే.. వైసీపీ ముఖ్య నాయకులంతా పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లామన్నారు. పోలీసులు స్టేషన్ లోకి రానివ్వకపోవడంతో అక్కడే బైఠాయించి నిరసన తెలిపామన్నారు. ఈక్రమంలో సీఐలు వ్యవహరించిన తీరుపై మీద ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒకరేమో కాల్చిపారేస్తాం నాకొడకా అంటారని.. ఇంకొకరేమో 200మందిని దించుతామంటారని.. అసలు వారు ఎందుకలా వ్యవహరిస్తున్నారో వారికైనా అర్థమవుతోందా అని ప్రశ్నించారు. పైగా దీని గురించి మాట్లాడినందుకు నాతో పాటు మరో 23మంది ముఖ్య నాయకులపై కేసులు పెట్టారన్నారు. అసలు మేమేమైనా రౌడీలు, సంఘ విద్రోహశక్తులమా అని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు ఏమైనా ప్రైవేటు పరం చేశారా అని రమేష్ గౌడ్ ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్లు ఉన్నదే ప్రజల కోసమని.. అన్యాయం జరిగినప్పుడు పోలీస్ స్టేషన్లకే వస్తారన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే అర్థం ఇదేనేమో చెప్పాలన్నారు. నగరంలో టీడీపీ నేతలు విచ్చలవిడిగా సినిమాలు విడుదలయ్యాయని ఆటోలు, బైక్ లతో ర్యాలీలు నిర్వహిస్తుంటే.. వారికి వర్తించని 30యాక్ట్ మాకు మాత్రమే వర్తిస్తుందా అని ప్రశ్నించారు. మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కొందరు అభిమానులు పొట్టేళ్లు కొడితే.. దాని గురించి ఏకంగా హోం మంత్రి వరకు స్పందిస్తూ అక్రమ కేసులు పెట్టడం, రోడ్ల పై ఊరేగించడం ఏంటన్నారు. బాలక్రిష్ణ కటౌట్ కి ఏకంగా పొట్టేళ్ల తలలు వేలాడిసింది వీరికి కనిపించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థ ఇంత దిగజారి వ్యవహరిస్తే.. భవిష్యత్ లో వారిపై పడే మచ్చ, అపకీర్తి ఎప్పటికీ పోదన్నారు. మీరు మాపై అక్రమ కేసులు పెడుతుంటే భయపడి వెనక్కు తగ్గుతామనుకోవద్దని.. మాది ఒక్క అడుగు ముందుకే పడుతుందన్నారు. కనీసం నూతన సంవత్సరం నుంచి అయినా పోలీసులు పనితీరు మారాలని.. న్యాయం వైపు నిలబడి చట్ట ప్రకారం పని చేయాలని రమేష్ గౌడ్ సూచించారు...



**పోలీసులు కూడా కేసులు ఎదుర్కొక తప్పదు..**
**న్యాయవాది ఉమాపతి**

వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులు సైతం కేసులు ఎదుర్కొక తప్పదని వైసీపీ న్యాయ విభాగం నాయకుడు, న్యాయవాది ఉమాపతి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైసీపీ నాయకులు ఆనందంతో పొట్టేళ్లు కొడితే దానిపై కూడా కేసులు పెట్టారన్నారు. వాస్తవంగా ఆ రోజు జన అభిమానం చూసి భయపడి.. అందర్నీ భయభ్రాంతులకు గురి చేసేందుకే ఇలాంటి కేసులు పెట్టారన్నారు. అసలు ఆర్మ్స్ యాక్ట్ ఎందుకు పెడుతారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. పొట్టేళ్లను కొడవళ్లతో నరికితేనే ఈ సెక్షన్ ఉపయోగిస్తే.. జాతర్లు జరిగినప్పుడు కూడా అందరిపై కేసులు పెట్టాల్సి ఉంటుందన్నారు. లెజెండ్ సినిమా సమయంలో వందల మంది అభిమానుల సమక్షంలో పొట్టేళ్లు కొట్టి.. వాటి తలలతో బాలక్రిష్ణ కటౌట్ కి హారం కూడా వేశారన్నారు. ధర్మవరంలో మంత్రి సత్యకుమార్, శ్రీరామ్ ను ఊరేగిస్తున్నప్పుడు వందలాది మంది జనం మధ్య పొట్టేళ్ల తలలు నరికారన్నారు. మరి వాటన్నింటిమీద కేసులు పెట్టారా అని ప్రశ్నించారు. గుల్జార్ పేటలో టీడీపీ కాంట్రాక్టర్ అక్కడ రోడ్డు వేసే క్రమంలో జెండా దిమ్మెను తొలగించారని.. వైసీపీ నాయకుడు దాదు అక్కడ కేవలం నిల్చుని ఉన్నాడన్నారు. మరి అలాంటి వ్యక్తిపై కేసులు పెడుతారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు నిరసన చేస్తుంటే సీఐలు వాడిన భాష ఏంటనని నిలదీశారు. 23మంది పై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని.. వీటన్నింటికీ భయపడేది లేదన్నారు. ఇప్పుడు కీలక నాయకులందరి మీద కేసులు పెడితే మున్సిపల్ ఎన్నికల సమయంలో వారిని బైండ్ ఓవర్ చేసి బయటకు రాకుండా చేయవచ్చనే కుట్ర ఇందులో ఉందన్నారు. ఇలాంటి అక్రమ కేసులను ఎదుర్కొంటామని.. అలాగే పోలీసులపై కూడా కేసులు పెట్టి.. కోర్టుకు రప్పిస్తామని ఉమాపతి అన్నారు.. కార్యక్రమంలో లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు ఉమాపతి, నాగన్న , రాజశేఖర్, యాదవ్ వై.యస్.ఆర్.సి.పి బీసీ సెల్ బెస్త వెంకటేశులు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తాడిమర్రి నరేంద్ర, సాకే విక్రం, వెంకటేష్, మోహన్, గణేష్ వై.యస్.ఆర్.సి.పి జిల్లా యువజన సెక్రెటరీ హీదయ్ తుల్లా, దూదు తదితరులు పాల్గొన్నారు

## లేపాక్షిలో రఘునాథస్వామికి ప్రత్యేక పూజలు...



లేపాక్షి మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలోని లేపాక్షి దుర్గా, వీరభద్ర స్వామి ఆలయంలో కొలువైన రఘునాథ స్వామికి మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్కలాజికల్ అధికారి రాము , రమానందం మిత్రలు దుర్గ నాని, లేపాక్షి గ్రామస్తులు వెచ్చం రవి, రాం ప్రసాద్, బట్టు , మల్లికార్జున పాల్గొన్నారు.

## వ్యవసాయ పంపుసెట్లు ధ్వంసం

**-ఆవేదన వ్యక్తం చేస్తున్న కౌలు రైతు గఫూర్**



రాప్తాడు మేజర్ న్యూస్ :గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ పంపుసెట్లు ప్రతిసారి ధ్వంసం చేస్తున్నారని కౌలు రైతు గఫూర్ ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల మేరకుఅనంతపురానికి చెందిన రైతు గఫూర్ పుల్లలరేవు గ్రామంలో ఎర్రగుంటకు చెందిన రైతుల భూమి కౌలుకు తీసుకొని అరటి, కలింగర పంట సాగు చేస్తున్నాడు . సోమవారం అర్ధరాత్రి వ్యవసాయ పంపుసెట్లు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఇప్పటికీ మూడుసార్లు ధ్వంసం చేశారని ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు .

## పుల్లలరేవులో వ్యవసాయ పంపుసెట్లు ధ్వంసం

**-వైకాపా అల్లరి మూకల పని అని తెదేపా నాయకులు పోలీసులకు ఫిర్యాదు**



రాప్తాడు మేజర్ న్యూస్ :పుల్లలరేవులో వ్యవసాయ పంపుసెట్లు ధ్వంసం

వైకాపా అల్లరి మూకలు పని అని ప్రశాంతమైన గ్రామంలో వికృత చేష్టలతో అలజడులు సృష్టిస్తున్నారని ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల తెదేపా నాయకులు సాయినాథ్, పంపుకొండప్ప, దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని పులలరేవు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తెదేపా నాయకులు సాయినాథ్ వ్యవసాయ తోటలో వ్యవసాయ పంపుసెట్లు ధ్వంసం చేశారని తెలుసుకొని మండల తెదేపా నాయకులు పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన సందర్భంగా గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు నాయకులు పుల్లలరేవు గ్రామంలో కేకు కట్ చేసే సమయంలో వికృత చేష్టలకు పాల్పడ్డారని వారిపై తెదేపా నాయకులు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం కోర్టుకు తరలించారు కోర్టు బెయిలు వచ్చిన తర్వాత గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు శివరాజు , బిళ్ళేముత్యాలప్ప ,రామాంజనేయులు ,కొండారెడ్డి ,చంద్రశేఖర్, వర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి ,జగన్మోహన్ రెడ్డి, కేశవరెడ్డి, ఓబులేసు, మురళీకృష్ణ ఆదినారాయణ శంకర్ రెడ్డి లు వ్యవసాయ పంపుసెట్లు ధ్వంసం చేసి ఉంటారని వీరిపై మళ్లీ పోలీసులకు ఫిర్యాదు చేశామని పోలీసులు కఠిన చర్యలు తీసుకుని గ్రామాల్లో ప్రశాంత వాతావరణము ఉండేలా చూడాలని కోరారు .కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తామని శ్రీహర్ష తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## సాగునీటి కాలువలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోండి

**గౌనీ ప్రతాపరెడ్డి**

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :చేతనైతే అభివృద్ధి చేయండి గానీ వందల సంవత్సరాలుగా ఉన్న సాగునీటి కాలువలను ధ్వంసం చేసి రైతుల అభివృద్ధిని మటన్ కాలు కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని రాయదుర్గం నియోజకవర్గం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌని ప్రతాపరెడ్డి ఇరిగేషన్ డి గీత లక్ష్మిని కోరారు

రాయదుర్గం మండలం వేపరాల గ్రామం పెద్ద చెరువు ఆయకట్టు రైతుల సంజీవిని ఐన గ్రామంలోని గల పెద్ద చెరువు కింద దాదాపుగా 550 ఎకరముల ఆయకట్టు కలదు ఈ చెరువును శ్రీకృష్ణదేవరాయలు అను రాజుల కాలమున ఈ చెరువును నిర్మించడం జరిగినది ఈ చెరువుకు ఆయకట్టుకు వెళ్లడానికి ఒక తూము ఏర్పాటు చేయడం జరిగినది ఆ తూముకు దాదాపు 13 పిల్ల కాలువలు ఉన్నాయి వర్షాకాలమున వర్షం పడి చెరువు నిండిన తర్వాత కొన్ని వందల సంవత్సరాల నుండి పంటల సాగు చేస్తున్నారు మొన్నటి రోజున అనగా తేదీ 28- 12-2025 న వేపరాల గ్రామానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు సంబంధిత 13 పిల్ల కాలువలను జెసిబి తో పూర్తిగా పూడ్చివేశారు డామేజ్ చేసిన వారిపైన శాఖ పరిమైన చర్యలు తీసుకోవాలని చెప్పి మైనర్ ఇరిగేషన్ డిఈని కోరడం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందించినారు. వేపరాల గ్రామ రైతుల పై దయవుంచి సంబంధిత అధికారులను వెంటనే పేపరాల గ్రామానికి పంపించి పూడ్చి వేసిన పిల్ల కాలువలను యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నాము. ఈ పిల్ల కాలువలను పూడ్చివేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ పిల్ల కాలవలను యధావిధిగా కొనసాగించాలని మరి మరి కోరుతున్నాము అని గౌని ప్రతాప్ రెడ్డి తెలియజేశారు, లేనియెడల ఆయికట్టుదారులందర్నీ కలుపుకొని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమించాల్సి వస్తుందని అధికార మదంతో తెలుగుదేశం పార్టీ నాయకులు వారి ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడం తగదని గౌని ప్రతాపరెడ్డి హెచ్చరించారు




## ఏపీటీఎఫ్, యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రజా వేదిక వద్ద ఏపీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను మంగళవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్, యూ టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం విఫలం

### ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఎన్ఎంయుఏ ఉద్యోగులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రజా రవాణా సంస్థ ఘోరంగా విఫలమైందని, యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్.ఎం యూఏ (ఆర్టీసీ) ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలుపుతున్నట్లు ఎన్.ఎం యూఏ ఉరవకొండ డిపో కార్యదర్శి ఎం. నారాయణస్వామి తెలిపారు. మంగళవారం వేకువ జాము నుంచే విధులకు వెళ్తున్న ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యోగులు సమస్యలు పరిష్కారమయేంతవరకు నిరసన వ్యక్తం చేస్తూ సర్వీసులకు హాజరవుతామని డిపో కార్యదర్శి ఎం. నారాయణ స్వామి చెప్పారు. ఎన్ఎం యూఏ నాయకులు మాట్లాడుతూ కడప జోన్ 4 కమిటీ పిలుపుమేరకు జోన్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు 32డిమాండ్లతో 2025 డిసెంబర్ 22వ తేదీన సంబంధిత మెమోరాండం కడప ఏడి దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. యాజమాన్యం సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని వాపోయారు. యాజమాన్యం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా 2025 డిసెంబర్ 30 తేదీన ఎన్.ఎం యూఏ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలతో విధులకు హాజరై తమ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు, నేడు ( బుధవారం ) యధాతధంగా నిరసన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం యూఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

### టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప తాండ గ్రామానికి చెందిన చంద్రనాయక్ మంగళవారం ఉదయం హఠాత్తుగా మృతి చెందిన విషయం టిడిపి నాయకులు మల్లికార్జునకు తెలియడంతో అతను ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మృతుని భార్య నీలాబాయిని వారి పిల్లలను ఓదార్చడం జరిగింది. మృతుని భార్య నీలాబాయికి భర్తకు వస్తున్న పెన్షన్ ను వచ్చే నెల నుండి భార్యకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మృతుడు చంద్ర నాయక్ చాలా మంచి వ్యక్తిని తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కష్టపడే వారిని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబును కలిసిన ఎంఎస్ఎంఈ చైర్మన్

### ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేసిన చౌడికి కృష్ణ





**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే సురేంద్రబాబును మర్యాదపూర్వకంగా ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ చౌడికి కృష్ణ పట్టణంలోని ప్రజా వేదికలో కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు చైర్మన్ చౌడికి కృష్ణ ఘన సన్మానం చేసి, పలు అభివృద్ధి సంక్షేమ తదితర విషయాలు చర్చించుకున్నారు. అనంతరం చైర్మన్ చౌడికి కృష్ణకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘన సన్మానం చేశారు.

# విద్యుత్ రైలు మార్గాల వద్ద గాలిపటాలు ఎగుర వేయవద్దు..

### -సంక్రాంతిపండుగ సీజన్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... -దక్షిణమధ్య రైల్వే విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** రాబోయే సంక్రాంతి పండుగ సీజన్ లో విద్యుత్తు రైలుమార్గాలు/తీగలవద్ద గాలిపటాలను ఎగురవేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని దక్షిణ మధ్య రైల్వే ప్రజలను విజ్ఞప్తి చేసింది.

గాలి పటాలకు చెందిన దారాలు/మాంజాలు విద్యుత్ రైలుమార్గం తీగలను తాకడం ద్వారా ప్రాణహాని పొంచిఉందని ఈసందర్భంగా హెచ్చరించింది.రైల్వే ప్రాంగణాలపరిసరాల్లో, యార్డులు, రైలుమార్గాల సమీపంలో, జనావాసాలలో గాలిపటాలను ఎగుర వేయడం వల్ల అనేక దుష్ఫలితాలు, విద్యుదాఘాతానికి గురైన సంఘటనలు సంభవించాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. మునుపటి సంక్రాంతి పండుగ సీజన్‌లో ఇలాంటి సంఘటనలు భారతీయ రైల్వేలోని అనేక జోన్‌లలో, కొన్ని కేసులు నమోదయ్యాయని,ఇందులో వ్యక్తులు 25 కె.వి ట్రాక్షన్ ఓవర్‌హెడ్ కండక్టర్‌లలో చిక్కుకున్న గాలిపటం దారాలను తాకడంతో విద్యుత్ షాక్ లకు గురై, ప్రాణాలు కోల్పోయ్యారని తెలిపింది.

ప్రజలు సాధరణంగా ఉపయోగించే, చైనా నుండి దిగుమతి చేయబడిన గాలిపటాల దారాలు, విద్యుత్ రైలుమార్గాల వలన మానవ ప్రాణాలకు హాని ఉండటంతోపాటు,రైల్వే విద్యుత్ మౌలిక సదుపాయాలకు కూడా తీవ్రముప్పును కలిగిస్తాయని తద్వారా ప్రయాణీకులకు, రైల్వే వ్యవస్థకు అవరోధాలు కలగడంతోపాటు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కావున ప్రజల రైలు మార్గాలు, స్టేషన్లు,యార్డులు ఇతర రైల్వే పరిసరాలవద్ద గాలిపటాలు ఎగురవేయడాన్ని ఖచ్చితంగా నివారిస్తూ ప్రజలు తమ పూర్తి సహకారాన్ని అందించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది. ఓవర్ హెడ్ ట్రాక్షన్ లైన్లు అధిక వోల్టేజ్ విద్యుత్‌తో ఛార్జ్ చేయబడినందువలన,వాటిని తాకినప్పుడు మానవ జీవితానికి పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరూ పండుగలను బాధ్యతాయుతంగా, క్షేమంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరింది.

## దేవరకొండ మైనింగ్ బ్లాస్టింగ్ అనుమతులపై తహసీల్దార్ వాస్తవాలు చెప్పాలి

### శెట్టూరు కన్వీనర్ ఎం ఎస్ హనుమంత రాయుడు

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణం లోని లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టానికి ఒకరకంగా, పత్రికలకు ఒక రకంగా ప్రకటనలా తహసీల్దార్ ప్రభుత్వ అధికారిగా కాకుండా ఒక పార్టీ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.దేవరకొండ పరిధిలో జరుగుతున్న మైనింగ్ బ్లాస్టింగ్ వల్ల చుట్టపక్కల గ్రామాలు, రైతులు, వన్యాప్రాణులు, సహజ సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని నవంబర్ 18న వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య నేతృత్వంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని చెప్పారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరమన్నారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన శెట్టూరు తహసీల్దార్.. దేవరకొండ మైనింగ్‌కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని పత్రికా ప్రకటన విడుదల చేశారని అన్నారు. అయితే, ఇదే అంశంపై మేము సమాచార హక్కు చట్టం ద్వారా అనుమతి పత్రాల వివరాలు కోరగా, “తమ వద్ద ఎటువంటి సమాచారం లేదు” అని తహసీల్దార్ కార్యాలయం నుంచి సమాధానం వచ్చిందని తెలిపారు“మీ దగ్గర అనుమతి పత్రాలు లేనప్పుడు, మైనింగ్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని పత్రికలకు ఏ ప్రాతిపదికన ప్రకటన విడుదల చేశారు?” అని హనుమంతరాయుడు తహసీల్దార్‌ను నిలదీశారు. అధికారుల వద్ద సమాచారం లేనప్పుడు ఇలాంటి ప్రకటనలు చేయడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో శెట్టూరు అబ్జర్వర్ వన్నూరురెడ్డి, కుందుర్పి మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాము, యూత్ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి, మండల ఉపాధ్యక్షులు భీమప్ప, మల్లి, బాబు వైసీపీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజల చెంతకే మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమ శేఖర్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ ప్రజల చెంతకే యంత్రాంగంతో కలిసి వేగంగా అడుగులు వేయిస్తుంది. శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల. మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ మంగళవారం 17వ వార్డులో విస్తృతంగా పర్యటించారు.క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణతో కలిసి వార్డులోని ప్రతి వీధిని సందర్శించిన చైర్‌పర్సన్, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు ఇతర మౌలిక వసతులపై స్థానికులు అందించిన వినతులను ఆమె స్వీకరించారు.

త్వరలోనే వార్డు అభివృద్ధి ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ....వార్డులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, 17వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు వార్డుకు వచ్చిన చైర్‌పర్సన్ మరియు అధికారుల పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి మున్సిపల్ అధికారులతో పాటు పలువురు రాజకీయ నాయకులు వార్డు నాయకులు బాల రాజేశ్వరి, డీస్ మురళి వార్డు నాయకులు బసవరాజు, బాల సోము, వెంకటేష్, బాల ప్రకాష్, రమేష్, చాకలి ప్రకాష్.?డీలర్లు శ్రీనివాసులు, మహేష్, తలారి రాము సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మానవత్వానికి చిరునామా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ .

### -టీబీ రోగులకు అండగా నిలిచిన బద్దే నాయక్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తూ, ఆపదలో ఉన్న వారికి అభయహస్తం అందించడంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తుల పట్ల తన ఉదారతను చాటుకుని, మరో మానవతా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

టీబీ వ్యాధి నిర్మూలనలో కేవలం మందులు మాత్రమే సరిపోవు అని బలమైన పోషకాహారం ఎంతో అవసరమన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన బద్దే నాయక్ నియోజకవర్గ వ్యాప్తంగా సరైన ఆహారం అందక ఇబ్బంది పడుతున్న టీబీ రోగులను గుర్తించారు. వారికి ఒకరోజుతో సరిపెట్టకుండా, ఏకంగా ఆరు నెలల పాటు సరిపడా న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందించేందుకు ముందుకు రావడం విశేషం. ”మందులతో పాటు రోగనిరోధక శక్తి పెంచే పోషకాహారం తీసుకుంటేనే టీబీని త్వరగా జయించవచ్చు అన్నారు. మేము కోరిన వెంటనే స్పందించి, బాధితులకు కొండంత అండగా నిలిచిన బద్దే నాయక్ సేవాభావం అందరికీ ఆదర్శం అన్నారు” ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే కాకుండా, అనారోగ్యంతో ఉన్న వారికి ఆరోగ్యాన్ని చేకూర్చే ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సురేష్, అబ్దుల్ వాహబ్, హరి, తిప్పేస్వామి, సాయినాథ్, మహలింగ, రాము, మహేష్,తేజ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.






## గుండ్లపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని తహసిల్దార్ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) పురస్కరించుకొని గుండ్లపల్లి గ్రామంలో తహసీల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడారు. ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగిఉండాలని నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్ట ప్రకారం శిక్ష హర్హులవుతారని పేర్కొన్నారు. ప్రతి నెలా చివరి రోజున గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో భాగంగా గుండ్లపల్లి నిర్వహించామన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంఈఓ హరికృష్ణ, వీఆర్వో రమేష్, పంచాయతీ సెక్రెటరీ మల్లికార్జున, పోలీస్ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, ఏపీవో మురళీకృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుజ్‌లాన్ - సాహస్ సంయుక్తంగా డస్ట్ బిన్, బ్లూ బ్యాగ్స్ పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో మంగళవారం సుజ్‌లాన్ ఫౌండేషన్ మద్దతుతో, సాహస్ సంస్థ అమలు చేస్తున్న బెళుగుప్ప ప్రగతి పథం ప్రాజెక్ట్ లో భాగంగా గ్రీన్ డస్ట్ బిన్ మరియు బ్లూ బ్యాగ్స్ పంచాయతీ కార్యదర్శి మంజునాథ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్, సూపర్వైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ డోర్ టు డోర్ ద్వారా ప్రజలకు ఇంటి వద్ద వ్యర్థాల వర్గీకరణ (తడి మరియు పొడి) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, వ్యర్థాలను పంచాయతీ వాహనానికి అప్పగించాలని సూచించారు. తడి మరియు పొడి వ్యర్థాలను విడిగా సేకరించడం వల్ల తడి వ్యర్థాలు కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా ఉపయోగపడతాయని, పొడి వ్యర్థాలు రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగం చేయవచ్చని వివరించారు. అలాగే మిశ్రమ వ్యర్థాలను ఇవ్వడం వల్ల రోడ్డు పక్కన చెత్త కుప్పలు ఏర్పడి దుర్వాసన వస్తుందన్నారు. దీంతో దోమలు, ఈగలు, ఎలుకలు వంటి కీటకాలు పెరిగి సంక్రమణ వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యం మరియు భూగర్భజల కలుషితం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఇంటీ, ఇంటీకి గ్రీన్ డష్టబిన్స్ మరియు బ్లూ బ్యాగ్స్ పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ సిబ్బంది పాల్గొన్నారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్పలోని ఎంఆర్సి కార్యాలయం ముందు ఎంఈఓ హరికృష్ణ మరియు జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ వారి చేతుల మీదుగా యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ హరికృష్ణ మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయులు యొక్క హక్కుల కోసం పోరాడటమే కాకుండా ఉపాధ్యాయులు ఉద్యోగులకు అవసరమైన అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రూపొందించిన క్యాలెండర్ మరియు డైరీ ఎంతో ఉపయోగంగా ఉందని ఉపాధ్యాయులు దీనిని ఉపయోగించుకోవాలని, అధ్యాపక దర్శిని ఎంతో ఉపయుక్తంగా ఉందని ప్రభుత్వం యొక్క జీవోలను ఎంతో చక్కగా క్రోడీకరించి రాశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి అర్జున్ మండల గౌరవ అధ్యక్షులు యు. శ్రీనివాసులు మండల అధ్యక్షులు కె.శివ రుద్రప్ప మండల ప్రధాన కార్యదర్శి జి. ఓబుళపతి అలాగే యుటిఎఫ్ నాయకులు లక్ష్మీ పతి, వెంకటరమణ, శ్యాంసుందర్ రాజు, వన్నూరస్వామి, విశ్వనాథ్, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం ఆనందాన్ని ఇచ్చే సహజ పానీయం నీరా

### నూతనంగా పోలీస్ కాంప్లెక్స్‌లో సెరా నీరా కేఫ్ ప్రారంభం



**అనంతపురం :** ఆనందాన్ని ఆరోగ్యాన్ని ఇచ్చే ఓ సహజ పానీయం నీరా అని.. నీరా రోగనిరోధక శక్తి కరోనా వైరస్ ను నిర్వీర్యం చేస్తుందని మలబద్ధకం మైగ్రేన్ తలనొప్పి గ్యాస్ సమస్య నుండి విముక్తి అలాగే రాళ్ల నుంచి లివర్ వ్యాధుల నుంచి ఉపశమనం తట్టు పోసిన పిల్లలకు, చక్కెర వ్యాధిగ్రస్తులకు చక్కటి ఆరోగ్య పానీయం నీరా అని సెర అధ్యక్షులు ఎస్ కుల్లాయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలోని పోలీస్ కాంప్లెక్స్ లో సెరా సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిగా నీరా కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మ గురు శ్రీ ధర్మ పరిపాలన సంఘం కర్ణాటక అధ్యక్షులు సైధపు గుత్తేదార్ హాజరై రిబ్బన్ కట్ చేసి సెరా నీరా కేఫ్ ను ప్రారంభించారు. నీరా బెల్లంలో ఫ్రక్టోస్ ఉండటం వలన చక్కెర వ్యాధి వచ్చే అవకాశం లేవన్నారు. కానీ రసాయన ఏరువులతో పెంచిన చెరుకు బెల్లం చక్కర వల్ల షుగర్ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నీరాను ఒక నెల రోజులు పాటు త్రాగడం వల్ల శరీరంలో నాచురల్ ఇమ్యూనిటీ పెరిగే ఎటువంటి వైరస్ సోకడానికి అవకాశం లేదన్నారు. ఈత బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో రక్తము అభివృద్ధి చెంది రక్తహీనత రాకుండా కాపాడుతుందన్నారు బి6, బి12 ఉండటం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. నీరాలో ప్రకృతి పరమైన చక్కర శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో తక్షణమే ఎనర్జీ కలిగిస్తుందన్నారు కిడ్నీలో రాళ్లు ఉంటే నీరాను ఒక నెల రోజులు పాటు తాగితే ఏ మందులు ఆపరేషన్ లేకుండా కిడ్నీలో రాళ్లు మూత్రం ద్వారా బయటపడతాయన్నారు నీలా తీసుకోవడం వల్ల కంటి జబ్బులు నయం చేస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమల మల్లేశ్వర స్వామి గుడిలో కంబదూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి ఆహ్వానం మేరకు అతని కుమారుడు గాజుల ఉదయ్ అయ్యప్ప స్వామీ ఇరుముడి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహ కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మాజీ ఎంపీపీ అమిలినేని లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు, కమల మల్లేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గాజుల హనుమంతురాడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా, పర్ల చెడు హనుమంతు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు





**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాళ్ల అనంతపురం పంచాయతీకి విచ్చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి పెద్ద ఎత్తున స్వాగతం పలకడానికి రాళ్ళ అనంతపురం పంచాయతీలోని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గాజుల నాగరాజు, బోయ కామన్న, పంచాయతీ కన్వీనర్ బుడెన్ సాబ్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### భక్తులతో కిటికీటలాడిన ఆలయాలు







**కంబదూరు, మేజర్ న్యూస్ :** హిందూ సాంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా జరుపుకొని వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు దేవాలయాలతో పాటు మండల పరిధిలోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో భక్తాదులు ఆలయాలకు క్యూ కట్టి వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరాయణ ద్వారా స్వామివారిని దర్శించుకుని వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆదిదేవుడు వినాయకుని పూజ అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రజాప్రతినిధులు, అధికారులు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిట్టూరు, గుడిపాడు గ్రామాల నందు “రీ-సర్వే పనులు” ప్రారంభం

**యాడికి, మేజర్ న్యూస్ :** భూ సమస్యల శాశ్వత పరిష్కారము కొరకు “రీ సర్వే ప్రాజెక్ట్ ” కార్యక్రమములో భాగంగా యాడికి మండలం నిట్టూరు, గుడిపాడు గ్రామాల నందు రీ-సర్వే పనులు ప్రారంభించడం జరిగినది. ఇందులో భాగముగా మంగళవారం గుడిపాడు గ్రామం నందు మరియు నిట్టూరు గ్రామము నందు ర్యాలీ నిర్వహించి సచివాలయం నందు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గుడిపాడు, నిట్టూరు గ్రామాల రైతులు, ప్రజలు ఈ యొక్క అవకాశమును ఉపయోగించుకొనుటకు గాను గ్రామంలో అంధుబాటులో వుండి మీ యొక్క భూ సమస్యలను పరిస్కరించుకోవలసిందిగా మరియు మీ యొక్క భూములను కొలిచి రికార్డు చేయడానికి మేము తెలిపిన తేది మరియు సమయానికి మీ యొక్క భూమి సర్వే కు హాజరు కావాలని యాడికి తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి, ఆర్ యస్ డి టి విజయ్, మండల సర్వేయర్ శేషసాయి మరియు విఆర్వోలు, గ్రామ సర్వేయరులు, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం వేడుకల్లో

# హద్దులు దాటితే కఠిన చర్యలు

### డ్రోన్లు, స్పెషల్ డ్రైవ్‌లు, కట్టుదిట్టమైన బందోబస్తు

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం-2026 శుభాకాంక్షలు ఎస్పీ పి.జగదీష్ !!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆంగ్ల నూతన సంవత్సరం,2026 వేడుకలను జిల్లా ప్రజలు సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ .జగదీష్ విజ్ఞప్తి చేశారు. వేడుకల పేరుతో శృతి మించిన ప్రవర్తనకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 1 వరకు జిల్లావ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. అనంతపురం నగరంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాల్లో ప్రత్యేక నిఘా, నిరంతర పెట్రోలింగ్, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.
అలాగే, అల్లర్లు, న్యూసెన్స్, ఈవ్ టీజింగ్, వీధిలైట్లు ధ్వంసం వంటి ఘటనలను అరికట్టేందుకు డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా, సీసీ కెమెరాల పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. అకతాయి, పోకిరి చేష్టలు సహించబోమని హెచ్చరించారు. నూతన సంవత్సరంలో అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని యువతకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు ఎస్పీ సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రహదారులు బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని తెలిపారు. టపాసులు, డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, శబ్ద కాలుష్యం సృష్టించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ జారీ చేసే సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ అందరూ తమ ఇళ్లలోనే ఉత్సవ వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ కోరారు. చివరగా, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సరం,2026 శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, భద్రత, సంతోషం నింపాలని ఆకాంక్షించారు.

## జనవరి 2నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీలో భాగంగా జనవరి రెండు నుంచి తొమ్మిదో తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు గ్రామ సభలు ఏర్పాటు చేసి పంపిణీ చేస్తున్నామని బొమ్మనహాల్ తహసిల్దార్ సి మునివేలు తెలిపారు. రెండవ తేదీ బొమ్మనహాల్, రెండవ తేదీ బండూరు, 6తేదీ వుతకల్లు, 7వ తేదీ ఉద్యహాల్, ఎనిమిదో తేదీ కొనగలహాల్ గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రీ సర్వే పై అవగాహన



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రిసర్వే ప్రాజెక్ట్ లో భాగంగా మంగళవారం కల్లుదేవనహల్లి, గోవిందవాడ గ్రామాలలో రిసర్వే విషయమై అవగాహన కల్పిస్తూ గ్రామసభ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సి, మునివేలు, మండల సర్వేయర్ రవితేజ, వీఆర్ఓ లు సుజాత, శృతి, గ్రామ సర్వేయర్ భవాని, గ్రామ పెద్దలు సోమనాథ్ గౌడ్, వన్నూరుస్వామి, మూర్తి, మాజీ సర్పంచ్ దేవేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూడవసారి శ్రీధర్ చౌదరి ఎన్నిక కావడం హర్షనీయం..

### వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.పెద్దన్న, ఎం ఆర్ పి ఎస్ నాయకులు..



**కూడేరు మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముచ్చటగా మూడోసారి ఎన్నిక కావడం తో శ్రీధర్ చౌదరి ఆయన స్వగృహమునందు విహెచ్పిఎస్, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మూడోసారిగా ఎన్నిక కావడం హర్షించ తగ్గ విషయమని ఆయన మనసులోని మాట విలబుచ్చారు, శ్రీధర్ చౌదరి అన్నగారు అందరివాడు అని ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలు వారును కలపకపోవడం, ప్రేమ ఆప్యాయతగా పలకరింపు ఆయనకుఉన్నమంచితనమునకు నిదర్శనమని ఆయన తెలియజేశారు. ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యాప్తంగా కాక జిల్లా నలమూలల నుండి ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, గతంలో సినీ నిర్మాతగా, అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ గా, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులుగా, ప్రస్తుతం ఇప్పుడు తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు పార్టీ అధిష్టానం ఆయనకు ఇవ్వడం చాలా హర్షించి తగ్గ విషయమని పేర్కొన్నారు. అలాగే కూడేరు మండల పాత్రికేయ మిత్రులు కూడా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఎం ఆర్ పి ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు విజయ్, మండల ఉపాధ్యక్షులు కమ్మూరు రాము, వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు కలగళ్ల ముత్యాలు, మాల మహానాడు జిల్లా నాయకుడు పరమేష్, తదితరులు శ్రీధర్ చౌదరిని కలిసి అభినందనలు తెలియజేశారు.

## రాధిక కాంప్లెక్స్ లో చోరీ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉద్దెహాల్ గ్రామంలోని రాధిక కాంప్లెక్స్ లోని దుకాణాలకు ఉన్న సెట్టర్లను డ్యామేజ్ చేసి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేశారని ఎస్ఐ నబి రసూల్ తెలిపారు. సీసీటీవీ నందు క్లియర్గా నమోదు కాబడినవి కావున ఈ సీసీ ఫుటేజ్ లో ఉన్నటువంటి అనుమానిత వ్యక్తి యొక్క ఆచూకీ తెలిస్తే బొమ్మనహాల్ పోలీసులకు ఫోన్ నెంబర్ 9346010584కు సమాచారం ఇవ్వాలని కోరారు.





# మండల స్థాయి కెరీర్ ఎక్స్ పో

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దేహాల్ లో స్థాయికిరర్ ఎక్స్పో పో నిర్వహించడం జరిగింది. ఈ ఎక్స్ పో కు మండలంలోని ఏడు పాఠశాలల నుండి విద్యార్థులు, గైడ్ టీచర్లు వివిధ రకాల థీమ్స్ తో పాల్గొనడం జరిగింది. ఈ ఎక్స్పోను మండల విద్యాశాఖ అధికారి 1 యు వీరన్న, ఉద్దేహాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై ఆదిశేషయ్య, జూనియర్ లెక్చరర్ సుబ్బారాయుడు, కేజీబీయు బొమ్మనహాల్ ఎస్ ఓ కమలమ్మ, ప్రారంభించడం ప్రారంభించారు. జే లక్ష్మణ రావు, సిహెచ్ భాస్కరరావు, చంద్ర ముగ్గురు జడ్జిలుగా వ్యవహరించారు. మై కెరీర్ మై ఫ్యూచర్ థీమ్ నందు బి నందిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దేహాల్ టూరిజం అండ్ ట్రావెలింగ్ థీమ్ నందు బి చిన్నారి కేజీబీవీ బొమ్మనహాళ్ ఒకేషనల్ క్రాఫ్ట్ నందు జి ఇందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దేహాల్ స్కిల్స్ ఎంటర్ప్రెన్యూషిప్ థీమ్ నందు వి శ్రావణి కేజీబీవీ బొమ్మనహాల్ కెరీర్ గైడెన్స్ థీమ్ నందు శ్రీ శంకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందవాడ. వీరు జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్పోకు ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ శిక్షకుడు నిరంజన్, పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, సుధీర్ కుమార్, కృష్ణంరాజు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఈ ఎక్స్పోను తిలకించడం జరిగిందన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న ఐసిడిఎస్ పిడి, టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో స్థానిక శ్రీ ఎర్రి తాత దేవాలయ ఆవరణము నందు ఐసిడిఎస్ పిడి ఈ. అరుణ కుమారి, సిఎల్ డిపిఓ డాక్టర్ ఎన్ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొని అంగన్వాడి కార్యకర్తలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ వయసు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలకు జి జి ఎస్, ఎన్ఆర్సి అనంతపురంలో 14 రోజుల పోషకాహారం పై అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు చేసుకోకూడదని బాల్య వివాహాలను అరికట్టాలని, బాల్యవివాహాలు పై అవగాహన కల్పించి, అంగన్వాడి కార్యకర్తలు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలకు ఐరన్ దానికి సంబంధించిన మెటీరియల్ వచ్చాయని, అవి ఎవరో దగ్గర ఉన్నాయో స్వాధీనం చేసుకోవాలని, అంతేగాక ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను, నేను పెద్ద తిప్పయ్య పాత తహసిల్దార్ కార్యాలయం ఐసిడిఎస్ కార్యాలయంకు ఇవ్వాలని అడిగిన తక్షణమే ఆ బిల్డింగ్ ఐసిడిఎస్ కార్యాలయంకు ఇవ్వడానికి ఆర్థిక మంత్రి చొరవ చూపడంతో బిల్డింగ్ ఇవ్వడం సాధ్యమైందన్నారు. అంతేగాక బెలుగుప్ప మండలంలో ఎలాంటి అద్దె భవనాలలో అంగన్వాడి కేంద్రాలు ఉండకూడదని, అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తెలియజేశారన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు నాయకులు, అధికారులు ఫోన్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వే కు రైతులు సహకరించాలి

### వజ్రకరూర్ తహసిల్దార్ ఎం నరేష్ కుమార్

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** భూ హక్కులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న భూముల రీ సర్వేకు రైతులు తమ వంతు సహకారం అందించాలని వజ్రకరూర్ తహసిల్దార్ ఎం నరేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని చాబాల గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ అధ్యక్షతన భూ రీ సర్వే గ్రామసభ నిర్వహించగా తహసిల్దార్ ఎం నరేష్ కుమార్, రీ సర్వే ఉపతహసిల్దార్ కేశవరెడ్డి హాజరై మాట్లాడారు. భూముల రీ సర్వే వలన ఎంతో కాలంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు తొలగిపోతాయని గుర్తు చేశారు. రైతులకు సంబంధించిన భూముల్లో పూర్తిస్థాయి విస్తీర్ణాన్ని కొలతలు వేయడం జరుగుతుందని చెప్పారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా రీ సర్వే తో పరిష్కారం అవుతాయని రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో అధికారులు రైతులతో కలిసి మీ భూమి మీ హక్కు రీ సర్వే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఈశ్వర్, రంగస్వామి, గ్రామ




సర్వేయర్ వినోద్ కుమార్, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్ కుమార్, మహిళా సంరక్షణ అధికారిని అరుణ, ఏఎన్ఎం వరలక్ష్మి, గ్రామ పెద్దలు తలారి నారాయణప్ప, పంపాపతి, కమటం శ్రీనివాసులు, కంచక్కా గారి ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ చాకలి ఎర్రి స్వామి, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## చోళ సముద్రం స్మశాన వాటికకు స్థలాన్ని పరిశీలించిన చోలసముద్రం సర్పంచ్ భర్త వడ్డే రాజు, టిడిపి మండల కన్వీనర్ మురళి



కూడేరు మేజర్ న్యూస్ :- కూ డేరు మండలం చోళ సముద్రం గ్రామం స్మశాన వాటిక కోసం చోళ సముద్రం సర్పంచ్ భర్త వడ్డే రాజు, టిడిపి మండల కన్వీనర్ మురళి, మండల సర్వేయర్ అయేషా సిద్దికా తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త వడ్డె రాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఆదేశాల ప్రకారం గ్రామస్తులతో కలిసి స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.మండల అధికారులు నాలుగు ఎకరాల గల సర్వే నంబర్ను పరిశీలించి. స్మశాన వాటికకు నివేదిక తయారుచేసి పై అధికారులకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోళసముద్రం సర్పంచ్ భర్త వడ్డే రాజు, టిడిపి మండల కన్వీనర్ మురళి, మండల సర్వేయర్ అయేషా సిద్దిక, చోళ సముద్రం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా విక్రమ్ సారాభాయ్ వర్ధంతి వేడుకలు



కుందుర్పి (మేజర్ న్యూస్) సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని విక్లువల బడుల్లోనూ మంగళవారం విక్రమ్ సారాభాయ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు విలువలబడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనసంస్థలో విక్రమ్ సారాభాయ్ అందించిన సేవలను కొనియాడారు. విక్రమ్ సారాభాయ్ కు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా విలువలబడి ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు వారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు. 32

## ఆలయ రూపకర్తకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తాం



**లేపాక్షి మేజర్ న్యూస్:-** లేపాక్షి ఆలయ రూపకర్త వీరూపన్నకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తామని ఆలయ చైర్మన్ కరణం రమానందన్ వెల్లడించారు మంగళవారం నాడు ఆయన విగ్రహం వద్ద శుభ్రం చేయించి పూలమాలలు వేశారు. లేపాక్షి ఆలయం శిల్పకలలు నిలయమని ఆయన కొనియాడారు.ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో ఆ ప్రదేశంలో పూల చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ప్రత్యేక రోజుల్లో విరూపన్న విగ్రహానికి కూడా అలంకరిస్తామని పేర్కొన్నారు.

## పశుసంవర్ధక శాఖ సబ్ డివిజన్ సమావేశం



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని సమాఖ్య కార్యాలయం లో పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశం లో డా. ఏ. వి. రత్న కుమార్, సహాయ సంచాలకులు పాల్గొన్నారు. బుక్కరాయసముద్రం పరిధి లోని బి కె ఎస్,నార్పల మండలంలోని పశు వైద్య సహాయకులు పారా సిబ్బంది మరియు డాక్టర్స్ తో సమీక్ష చేసి అన్ని పశు సంవర్ధక శాఖలోని అన్ని విషయాల్లోని ప్రగతిని సమీక్షించారు. డివిజన్ పరిధిలోని అన్ని విషయాల్లో మంచి ప్రగతి ఉండటం వలన సంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యంగా జనవరి నెల 7,8,9 వ తేదీల్లో జరగనున్న పాల దిగుబడి పోటీల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ రెండు మండలాల్లోని పశు పోషకులలో పాల దిగుబడి పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల రైతులకు తగిన సమాచారం ఇచ్చి పాడి రైతులను పోటీల్లో పాల్గొనేటట్టు తగిన సూచనలు రైతులకు ఇవ్వాలని కోరారు.పై పోటీల్లో పాల్గొన దలచిన రైతులు వారి సమీప రైతు సేవ కేంద్రాల్లోని పశువైద్య సహాయకులును కానీ, కొర్ర పాడు, నార్పల, బి పప్పురు పశువైదులు లను కానీ బుక్కరాయ సముద్రం లోనీ సహాయ సంచాలకులను కానీ కలసి వారి వివరాలను నమోదు చేసుకోవలసింది గా కోరడమైనదిఅలాగే లింగ నిర్ధారిత వీర్యం చేసి పశువులకు కృత్రిమ గర్భ ధారణ చేసి భవిష్యత్ లో ఆడ దూడల సంతానోత్పత్తి కి పాటు పడాల్సింది గా సిబ్బందిని కోరడమైనది . సమావేశం లో పశు వైద్యాధికారులు డా. గోవిందరాజు, డా. శ్వేత, డా. సాయిసుప్రజ మరియు పశు వైద్య సహాయకులు, గోపాల మిత్రులు, పారా సిబ్బంది పాల్గొన్నారు.

# దుమ్ము పట్టిన సామాగ్రి అందజేత

### ఆరోగ్య కేంద్రాలకు తుప్పు పట్టిన సామాగ్రి

### నిబంధనలకు గాలికి వదిలేసారు

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి

### సిబ్బంది సొంత ఖర్చుతో తరలింపు





**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 30:** వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఆరోగ్య కేంద్రాలకు తుప్పు పట్టిన సామాగ్రిని అందించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేటి దినపత్రిక సూర్య ఆరోగ్య వైద్య శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనంగా జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలోని ఆత్మకూరు వైద్య కేంద్రంలో లక్షలు విలువచేసే సామాగ్రిని గాలికి వదిలేసిన ఘటనకు సంబంధించి వరుస కథనాలను ప్రచురించారు. దీంతో వారి నిర్లక్ష్యానికి ఎలాంటి సమాధానం చెప్పకుండా గుట్టు చప్పుడు కాకుండా సంబంధిత వైద్య సిబ్బందికి ఆదేశాలను జారీ చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వారే తమ సొంత ఖర్చులతో ఆయా కేంద్రాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితిపై అటు పార్టీ శ్రేణులు ఇటు ప్రభుత్వ పెద్దల మధ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం నిబంధనలను పాటించకుండా ఏకంగా వారినే ఆయా కేంద్రాలకు తరలించమని సూచించడంతో వైద్య ఆరోగ్యశాఖ వ్యవహారం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏకంగా ఇలాంటి వ్యవహారం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆయా సిబ్బందికి సూచనలు చేసి గుట్టుచప్పుడు కాకుండా వాటిని తరలించే విధంగా వారికి ప్రోత్భలం చేశారని వారిని బలవంతం చేసినట్లుగా ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కనీసం తుప్పు పట్టిన వాటిని అందించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ చేసిన నిర్లక్ష్యం అధికారుల అలసత్వం కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ఆయా కేంద్రాలకు చేర్చాల్సి ఉందని నిబంధనను పూర్తిగా గాలికి వదిలేసారని దీంతో తమకు ఈ పరిస్థితి దాపురించిందని వారు తీవ్ర విమర్శిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ నిర్లక్ష్యాన్ని వీడి తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.

# అంతరగంగలో ఘనంగా వైకుంఠ ఏకాదశి..

**మండల వ్యాప్తంగా పలు గ్రామాల ఆలయాలలో భక్తులకు ప్రత్యేక దర్శనాలు**





**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాల ఆలయాల్లో వేకవు జామున నుండి భక్తులతో కిటికీలాడాయి, స్థానిక మండల కేంద్రంలోని కూడేరు శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి, ఆలయం నందు ఉత్తర ద్వారం నుండి భక్తులకు స్వామివారి దర్శనం ఏర్పాటు కల్పించారు. మండల పరిధిలోని అంతర గంగా గ్రామం యందు శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయం పురాతనమైనది, ఈ దేవాలయము నందు తెల్లవారుజామున 4 గంటల నుండి లక్ష్మీ చెన్నకేశవ స్వామిని ఉత్తరం ద్వారము నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కూడేరు మండల వ్యాప్తంగా కాక, అనంతపురం జిల్లా నుండి, కర్ణాటక రాష్ట్రం నుండి, భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్నారు. అంతరంగంగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామ యువకులు ప్రత్యేకంగా ఆలయమును శుభ్రపరిచి ఉదయం నుండి సాయంత్రం దాకా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు..

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**బుక్కపట్నం మేజర్ న్యూస్** గోవిందా గోవిందా అంటూ మారు మోగిన వైష్ణవాలయాలు వైకుంఠ ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో మంగళవారం రోజున వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బ్రహ్మ ముహూర్తాన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మూలవిరాట్లకు ఏకాదశ పంచామృత రుద్రాభిషేకాన్ని రుత్వికులు హరి స్వామి ఘనంగా నిర్వహించడం జరిగింది. రంగురంగులకుష్పాలతో ఇట్టే ఆకట్టుకునే విధంగా మూలవిరాట్లను సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఉత్తర గోపుర పూజా కార్యక్రమాన్ని నిర్వహించి పూజా కర్తలుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్ ప్రవీణా దంపతులు మూలవిరాట్లతో ఉత్తర గోపురం ద్వారా దర్శనం ప్రారంభించడం జరిగింది. అత్యంత ప్రాచీన చరిత్ర కలిగినటువంటి ఈ ఆలయంలో ఉత్తర గోపురం ద్వారా దర్శనం చేసుకోవడానికి బుక్కపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి భక్తులు అదే విధంగా శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నుండి అనేకమంది భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా వైకుంఠ ఏకాదశి పర్వదినాన లడ్డు సేవలో భాగంగా పోలేపల్లి చంద్రశేఖర్ శకుంతలాదేవి దంపతులు సుమారు 3000 లడ్డులను భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టడం జరిగింది. భక్తులకు ఎటువంటి సౌకర్యం లేకుండా ఆలయ ప్రధాన పూజారి హరి స్వామి ఏర్పాట్లను చేయడం జరిగింది. అనంతరం సాయంకాలం వెండి రథంపై శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి మూలవిరాట్ లను పురవీధులలో మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది.

## నరసింహ స్వామి దేవాలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్** రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తాదులో పెద్ద ఎత్తున ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారిని ఉదయాన్నే గంగాభిషేకం తైలాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతులు అందించారు తదనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తాధిలో హాజరైనారు

## వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి సాంగ్ విడుదల...



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:**హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ముదిరెడ్డిపల్లి శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్తర ద్వారా మార్గం నందు భక్తాదులు ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తాదులకు అన్నప్రసాద వితరణ చేశారు. చిన్నారులు భక్తి గీతాలతో ఆటపాటలనృత్యాలతో అలరించారు. అనంతరం పాండురంగ స్వామి రెండవ పాట పాండురంగడు వచ్చాడు మన ఊరికి , అను పాటను పల్లా లక్ష్మి కుమార్ స్వామి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల కమిటీ సభ్యులు భక్తాలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు పింఛన్ల పంపిణీ

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** నేడు రాయదుర్గం మండల పరిధిలో అన్ని గ్రామాలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో కొండన్న తెలిపారు వచ్చే నెల ఒకటో తేదీ నూతన సంవత్సరం మొదలు కావడంతో పెన్షన్ లబ్ధిదారులు ఘనంగా నూతన వేడుకలు జరుపుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించడంతో ఈ ఆదేశాల మేరకు నేడు 31వ తేదీన ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి...



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా కొట్టాలపల్లి గ్రామములో రైతులతో మాట్లాడుతూ రైతులందరు రసాయనిక ఎరువుల వాడకం పెరిగిందని అవసరానికి మించి వాడడం వలన భూమి గట్టి పడి దిగుబడులు తగ్గి పోతున్నాయని కనుక రైతులు పేడ ఎరువు లను వాడి ఘన జీవామృతం ద్రవ జీవామృతం వేప కాషాయం వంటి వాటిని తయారు చేసుకోవాలని తెలియజేసారు. రబి వరి నాట్లు వేగంగా జరుగు తున్నాయని, మొక్క జొన్న కూడా 45 రోజుల పైరు దశలో ఉన్నదని దీనికి సరిపడా యూరియా ను రెండు రోజులలోగా రైతుసేవకేంద్రాలకు పంపెదమని తెలియజేసారు. పప్పుశనగ పంటను పరిశీలించి రైతులతో మాట్లాడగ 5 నుండి 7 క్వింటాల్ల దిగుబడి వస్తుంది అని తెలియజేసారు. అనంతరం నువ్వుల పంట కోతను పరిశీలించి రైతుతో మాట్లాడగ 3 క్వింటాల్లా దిగుబడి వస్తుంది అని తెలియజేసారు. అనంతరం రైతుకూలీలతో కేక్ ను కట్ చేయుంచి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయధికారి శ్యాం సుందర్, రైతు సేవ కేంద్ర ఇంచార్జి తిరుమలేష్, రైతు వెంకట సుబ్బా రెడ్డి , గ్రామ రైతులు రైతు కూలీలు పాల్గొన్నారు.

## నాలుగవ విడత రీ-సర్వేకు రైతులు సహకరించండి

### –తహసిల్దార్ విజయ కుమారి



**రాప్తాడు మేజర్ న్యూస్ :-** నాలుగవ విడత రీ సర్వేకు గ్రామ రైతులు సహకరించాలని తాసిల్దార్ విజయకుమారి సూచించారు . మంగళవారం మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి, బుక్కచెర్ల గ్రామంలో నాలుగో విడత జరిగే రీసెర్వేపై గ్రామ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ విజయ్ కుమారి , డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రీ సర్వే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని రీసర్వే లో కొన్ని ఇబ్బందులు ఉన్న వాటన్నిటినీ పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని రైతులందరికీ నోటీసులు తీసుకున్న తర్వాత వారు కచ్చితంగా పొలాల్లోకి హాజరుకావాలని సూచించారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సాయి , సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు .

## అంతరగంగ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ది బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్..



**కూడేరు మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని అంతరంగంగా గ్రామం యందు వైకుంఠ ఏకాదశి పార్వదినం సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల కాలమునాటి నిర్మించినవైష్ణవ దేవాలయలను శ్రీ లక్ష్మీ శ్రీ చెన్నకేశవస్వామిని ప్రత్యేకంగా ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది, ఆయన స్వామివారిని దర్శించుకోవడానికి రావడంతో గ్రామ ప్రజలు యువకులు సాధారణ స్వాగతం పలికారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రాజేష్ తో మాట్లాడుతూ, ఆలయం అభివృద్ధి కొరకు సహకరించాలని, దేవుని మన్యం భూములు ప్రజల చేతుల్లోకి వెళ్లాయని స్వామికి పూజలు చేయడానికి ప్రభుత్వం నుండి ఎటువంటి అభివృద్ధి అండదండలు లేకపోవడంతో ఆలయం గతంలో కనుమరుగ అయిపోయినదని. దేవాలయాన్ని అంతరంగ గ్రామ ప్రజలు సహాయముతో భక్తుల సహాయ సహకారముతో ఆలయాన్ని ఒక రూపంలోకి తేవడం జరిగిందని. కావున ఆలయం అభివృద్ధి కొరకు మీ వంతు సహకరించాలని గ్రామ ప్రజలు ఆయనను కోరారు.. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివ, జిల్లా ట్రెజరర్ అయ్యన్న, జిల్లా ఐటీ కన్వీనర్ భీమశేఖర్, నాగేంద్ర మండల బిజెపి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు..

## జనసేన ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు..

### పాతూరు చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద జనసేన నాయకులు సింగ రాయని చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జనసేన ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాతూరు చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద జనసేన నాయకులు సింగ రాయని చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ హాజరై భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ.. అన్న ప్రసాద వితరణ చేశారు. వందలాది సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతిఏటా జనసేన ఆధ్వర్యంలో చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ గావించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్,



కార్యదర్శిలు రాపా ధనుంజయ, ఇండ్ల కిరణ్ కుమార్, జిల్లా సహా కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు ఇమామ్ హుస్సేన్, చోటు, నగర కార్యదర్శిలు సంపత్, నేటికంటి హరీష్, కారిక్రమాల కమిటీ సభ్యులు సంతోష్ కుమార్ మరియు నాయకులు వెంకట్ సాయి, పూల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో విచ్చలవిడిగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

### సిఐ రాజు, యువతకు,ప్రజలకు హెచ్చరిక

కూడేరు మేజర్ న్యూస్:–కూడేరు మండల పోలీస్ స్టేషన్ సి ఐ రాజు మండల ప్రజలకు 2026 నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ గారి ఆదేశాల మేరకు డిసెంబర్ 2025,31వ తేదీ రాత్రి సమయంలో అర్ధరాత్రి 12 గంటల వరకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, గట్టి పోలీస్ బందోబస్తు మండల వ్యాప్తంగా పోలీసులు గస్తి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు, నూతన సంవత్సర వేడుకలు కార్యక్రమాలు రాత్రి ఒంటిగంట లోపల ముగించాలని, అనంతరం అలాగే కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలని, రహదారులను బ్లాక్ చేసే వేడుకలు నిర్వహించ కూడదని, మహిళల పట్ల



ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతరులకు ఇబ్బందులు కలిగించే చర్యలకు ఎవరు పాల్పడవద్దని, ముఖ్యముగా యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ముఖ్యముగా పిల్లలు పై తల్లిదండ్రులు అప్రమత్తం గా ఉండాలని పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటించమని తెలపాలి, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు, బహిరంగ ప్రదేశాల్లో లేదా ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులో నమోదు చేయబడతాయి,డ్రైవింగ్ బైక్ రేసింగ్,త్రిబుల్ రైడింగ్, లైసెన్సర్ తొలగించి వాహనాలు నడిపిన శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పైన తెలియజేసిన సూచనల మేరకు ప్రతి ఒక్కరూ సమన్వయముతో మెలగాలని మండల వ్యాప్తంగా ప్రజలందరూ 2026 సంవత్సరం సంతోషంగా జరుపుకోవాలని ఆయన మండల ప్రజలకు విలేకరుల ద్వారా తెలియజేశారు.

## జేఎన్టీయూఏ పరీక్షా ఫలితాలు విడుదల



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో అక్టోబర్ నెలలో నిర్వహించిన బీ. టెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 20) రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ పలితాలు, బీ. టెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19) మరియు (ఆర్ 15) సప్లిమెంటరీ, బీ. టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రధించాలని తెలిపారు.




## గోపికు ఘన సన్మానం చేసిన మైనార్టీ కులస్తులు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ ::** ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలను, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న టిడిపి నాయకులు, కళ్యాణి వైన్స్ అధిపతి గోపి కు మైనార్టీ కులస్తులు ఘన సన్మానం చేశారు. అనంతరం గోపి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తున్న మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే సురేంద్రబాబు విధాలుగా మైనార్టీలకు అండగా ఉండి అభివృద్ధికి దోహదపడతారని గోపి మైనార్టీలతో పేర్కొన్నారు. అనంతరం మైనార్టీ పార్లమెంట్ సెక్రెటరీ శామీర్ మైనార్టీ కులస్తులు ప్రజా వేదికలో గోపి కు ఘన సన్మానం చేశారు.

## భారత అందుల క్రికెట్ టి20 జట్టు కెప్టెన్ టి సి దీపికకు ఘన సన్మానం

**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 30:** మండల పరిధిలోని హేమావతి పంచాయితీ తంబాలహట్టి గ్రామం నందు భారత అందులో క్రికెట్ జట్టు కెప్టెన్ టి సి దీపికకు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకుడు శివరామకృష్ణ మరియు డిహెచ్పిఎస్ హనుమంతు వారి సన్నిహితులతో కలిసి ఘన సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అందుల ప్రపంచ జట్టు లో పాల్గొని శ్రీలంక దేశం నందు కొలంబోలో ప్రపంచ కప్పు గెలుచుకొని స్థానిక గ్రామానికి ప్రజలకు వన్నెతెచ్చిన ఘన కీర్తిని సంపాదించుకున్న సందర్భం అంటూ ఆమెను కొని ఆడారు. అలానే భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను మరియు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన ఘనత నీకే చెందుతుంది తల్లి, తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లను కలిసి గ్రామ సమస్యలను తెలియజేసి సామాజిక బాధ్యతను నిరూపించుకున్న బాధ్యత నీకు దక్కుతుంది తల్లి అంటూ అన్నారు. ఇంకా మున్ముందు అత్యున్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఇలాగే కొనసాగి మంచి ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ మన అందరి తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అంటూ ఆమెకు ఆమె తల్లిదండ్రులకు పూలమాలలు వేసి



శాలువాతో సత్కరించారు. అనంతరం బోలో భారత్ మాతాకీ అంటూ జయహో దీపిక అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక గౌరవ సలహాదారు డీవీఎంసీ రామాంజనేయులు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, బహుజన చైతన్య వేదిక రాయలసీమ ఇన్చార్జ్ గోలాపురం అంజి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఈశ్వర్, పెనుగొండ నియోజకవర్గ అధ్యక్షులు రాందాస్, రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ ఏ నారాయణప్ప, ప్రసాద్ గౌరవ జిల్లా అధ్యక్షులు, తాలూకా అధ్యక్షులు తిప్పయ్య, మండల అధ్యక్షులు సురేష్, గౌరవాధ్యక్షులు జికే నరసింహామూర్తి, మడకశిర నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎల్లోటి హనుమంతు, పరిగి పైడేటి గంగప్ప, జిల్లా గౌరవ సలహాదారు కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఫిజియోథెరపీ పై వీఆర్ఓలకు అవగాహన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్, రూరల్ మండలాల పరిధిలోని వీఆర్వోలకు, తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగులకు ఫిజియోథెరపీ పై తహసిల్దార్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ట్రైనర్లు విచ్చేశారు. తహసిల్దార్ మోహన్ కుమార్ మాట్లాడుతూ వీఆర్వోలు, తాసిల్దార్ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు ఉద్యోగులు విధి నిర్వహణలో ఎక్కువగా.. ఎక్కువ గంటలసేపు కంప్యూటర్ ముందు కూర్చొని పని చేయడం, ఎక్కువగా ఒత్తిడి గురవుతుంటారని, ఈ క్రమంలోనే మెడ నొప్పి, నడుము నొప్పులతో సతమవుతమవుతుంటారని, అందుకోసమే ఫిజియోథెరపీ పై అవగాహన పెంచుకునేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిజియోథెరపీ ట్రైనర్ల చే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ట్రైనర్లు సూచించే సూచనలను పాటించాలని వీఆర్వోలకు ఆయన సూచించారు. నిజాం కాలేజీ నుంచి విచ్చేసిన ఫిజియోథెరపీ ట్రైనర్లు ... వీఆర్వోలకు, ఉద్యోగులకు నిశితంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారులు డి. రాజా, అరుణ, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షులుగా టాటా హాజీ వలి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులుగా టాటా హాజీవలి నియమించినట్లు ఎమ్మెల్యే కార్యాలవర్గాలు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపాయి. జెసి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ, ఎమ్మెల్యే జేసీ ఆస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గుర్తింపుతో తెలుగుదేశం పార్టీ అభిమానిగా హాజీకి పదవి దక్కినట్లు తెలిపారు. గత వైఎస్ఆర్సిపి పాలనలో హాజీ పై అక్రమ కేసులు, దాడులు తో నష్టపోయారు. ఈ మేరకు ఆయనకు ఈ ముఖ్యమైన పదవిని ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించాలని.. ముఖ్యమంత్రి కి వినతి.. ఆప్టా



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) ముఖ్యమంత్రి ని రాష్ట్ర సచివాలయంలో కలిసి విద్యా రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా జీవో నెంబర్ 117 రద్దు అయిన ఇంకా 1నుంచి 10 తరగతులు నిర్వహిస్తున్నారు వీటిని వేరు చేసి 1నుంచి 5 తరగతులు వేరు నిర్వహించవలెనని అదేవిధంగా అంద ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్ మినహాయింపు ఇవ్వవలెనని ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటరత్నం పాల్గొన్నారు.

## మడకశిరలో నేడు ప్రారంభం కానున్న ఆర్డీవో కార్యాలయం



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 30:** మడకశిర ప్రాంత ప్రజల చిరకాల వాంఛ, నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలన్న ఉద్దేశంతో, విద్యార్థులకు, ఉద్యోగులకు, ప్రజలందరికీ ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసేందుకు పాలనా సౌలభ్యం కోసం మడకశిరను రెవిన్యూ డివిజన్ గా గుర్తించి మడకశిర నియోజకవర్గ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి విన్నవించి, వారిని ఒప్పించి రేపు అనగా 31-12-2025 వ తేదీ బుధవారం ఉదయం 11.00 గంటలకు మడకశిరలో ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మడకశిర శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి కృషిని అభినందిస్తూ..మడకశిర చరిత్రలో నిలిచిపోయే ఈ బృహత్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ కోరారు.

## హిందూపురం లో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలోని ప్రముఖ దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని పేట వెంకట రమణ స్వామి ఆలయం,శ్రీనివాస్ నగర్ లో వెలిసిన శ్రీనివాస్ మందిరం, విద్యానగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీవెంకటేశ్వర దేవాలయం,నికం పల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం , త్యాగరాజ నగర్ లో సీతారామ దేవాలయం తదితర దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం 3 గంటల నుండి అన్ని దేవాలయాల్లోను వేలాదిమంది భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. భక్తులు గోవిందా గోవిందా అనే నామస్మరణంతో ఉత్తరం ద్వారం ప్రవేశం చేసి స్వామివారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. వేదమంత్రాలతో మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాల కమిటీలు ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు, ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ భగీరథి నవీన్, కమిటీ సభ్యులు ఆకుల సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, నాయకులు మంగేష్ , లీగల్ సెల్ శివశంకర్, దుర్గా మంజుల నవీన్, దుర్గా నాని, మోత్కుపల్లి చంద్ర ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి

### - వీసీకి విన్నవించిన సాకే నరేష్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జేఎన్టియు అనంతపురంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ.. న్యాయవాది, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ వీసీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాకే నరేష్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలో తగినంత మంది సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కాంట్రాక్ట్, గెస్ట్ లెక్చరర్లపైనే ఆధారపడి విద్యాబోధన సాగించడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని పేర్కొన్నారు. ?అలాగే, నాన్-టీచింగ్ సిబ్బంది కొరత కారణంగా పరిపాలనా పరమైన పనుల్లో జాప్యం జరుగుతోందని, తద్వారా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ?కనుక ?యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదేవిధంగా ఖాళీగా ఉన్న నాన్-టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ?త్వరితగతిన నియామక ప్రక్రియను చేపట్టాలని వీసీని కోరారు. ఈ సందర్భంగా వీసీ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోతులయ్య, రంగనాయకులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





## యువతకు జోష్ నింపుతున్న ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

### - జాయ్ పార్కులో జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో సంబరాలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న జాయ్ పార్కులో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.గత రెండు రోజులుగా జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంబరాలు యువతలో జోష్ నింపుతున్నాయి. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా జాయ్ పార్కులో జరిగే వేడుకల్లో పాల్గొన్నారు. తాడిపత్రి ప్రజల సంతోషం మేరకే ఈ సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జెసి తెలిపారు. ముఖ్యంగా బుధవారం రాత్రి 31న నిర్వహించే వేడుకల్లో మహిళలకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. అలాగే తినుబండారాలు దుకాణాలు, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేడుకలు హాజరైన మహిళలు వారి సొంత ఖర్చుతో తిను బండారాలు స్వీకరించవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళల ఆనందం కోసం సద్వినియోగం చేసుకోవాలని జేసీ పిలుపునిచ్చారు.

## మడకశిరలో నేడు ప్రారంభం కానున్న ఆర్డీవో కార్యాలయం





**అమరాపురం న్యూస్ :** మడకశిర ప్రాంత ప్రజల చిరకాల వాంఛ, నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలన్న ఉద్దేశంతో, విద్యార్థులకు, ఉద్యోగులకు, ప్రజలందరికీ ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసేందుకు పాలనా సౌలభ్యం కోసం మడకశిరను రెవిన్యూ డివిజన్ గా గుర్తించి మడకశిర నియోజకవర్గ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి విన్నవించి, వారిని ఒప్పించి నేడు అనగా 31-12-2025 వ తేదీ బుధవారం ఉదయం 11.00 గంటలకు మడకశిరలో ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మడకశిర శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి కృషిని అభినందిస్తూ..మడకశిర చరిత్రలో నిలిచిపోయే ఈ బృహత్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు ప్రధాన కార్యదర్శి నాగరాజు కోరారు.

# నమో భగవతే వాసుదేవాయ నమః

### చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద ప్రసాద వితరణ చేసిన టీసీ వరుణ్, చైతన్య కృష్ణ, పొదిలి బాబురావు







**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. పాతూరు లోని అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం భక్తులు అర్ధరాత్రి నుండి బారులు తీరి చెన్నకేశవుని దర్శించుకుని పునీతులయ్యారు. దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆర్ఎఫ్ రోడ్డు లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్త ద్వారాలను ఏర్పాటు చేసి వైకుంఠ ద్వారానికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల విరాటులకు తులసీదళాలతో వివిధ పుష్పమాలలతో నాయన మనోహరంగా అలంకరించారు. అనంతరం భక్తులు ద్వారము ద్వారా ప్రవేశించి సర్వాంగ సుందరంగా అలంకరించుకుని శ్రీ వేంకటేశ్వరుని భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం వాహనము పై ఆశీనులై పుర ప్రజలకు సాక్షాత్కరించారు. హౌసింగ్ బోర్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో, గీతా మందిరంలో, వైకుంఠ ద్వారాలను ఏర్పాటు చేసి భక్తులు స్వామివారిని దర్శించుకునేలా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఒకటవ రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో భక్తులు బారులు తీరి వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. శరన్న నగర్ లోని శివ బాలయోగి ఆశ్రమంలో, కలెక్టరేట్ వద్ద ఉన్న గోశాలలో వైకుంఠ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు ప్రతి ఆలయంలోనూ మూడు నామాల స్వామిని దర్శించుకొని గోవింద నామ స్మరణ చేస్తూ తన్మయత్వం నొందారు.













## హైవే శివుడికి పూజలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి అనంతపురం హైవే రోడ్డు మీద ఏర్పాటు చేసిన శివుడి విగ్రహానికి పూజలు చేశారు. మున్సిపల్ వారి సహకారంతో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శివుడి విగ్రహాన్ని ఫైర్ సిబ్బంది సహకారంతో శుద్ధి చేశారు. అనంతరం ల్యాడర్ సహకారంతో పూలమాల సమర్పించి పూజలు చేశారు.

## ఎమ్మెల్యే జెసి చేతుల మీదుగా బహుమతి అందుకున్న భవాని



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పెద్దపప్పూరు మండల కేంద్రంలోని మౌర్య పాఠశాలలో చదువుతున్న కాయల భవాని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. తాడిపత్రి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలు పోటీల్లో కబడ్డీ క్రీడాలో తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా పట్టణంలోని అరవింద పాఠశాలలో సోమవారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తృతీయ స్థానం బహుమతిని భవాని అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు తెలిపారు. వాల్మీకి సేవాదళ్ బుల్లెట్ లింగమయ్య కూతురు భవాని అని తెలిపారు.

## న్యూ ఇయర్ పేరుతో హద్దులు మీరితే
# కఠిన చర్యలు తప్పవు..

### - పోలీస్ నిబంధనలు ప్రజలు పాటించాలి
### - ఎస్సై బి మల్లికార్జునరెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తూ..హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బి. మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీఆదేశాల మేరకు రేపటి నుంచి న్యూఇయర్ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను అమలు పరుస్తున్నా మని, న్యూఇయర్ అంటూ రోడ్లపై కొచ్చి,మద్యం సేవించడం, ద్విచక్ర వాహనాలు తిప్పడం, మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థ నిబంధనలను ప్రజలు తూచా తప్పక పాటించాలని, డిసెం బర్ 31 తేదీన సాయంకాలం4గంటల నుండి జనవరి 1వ తారీఖు ఉదయం 9 గంటల వరకు హోటల్స్, రెస్టారెంట్స్, దాబాలు, మద్యం దుకాణాలు, మూసివేయాలన్నారు.మద్యం సేవించి రోడ్లపై వాహనాలతో యువ కులు తిరుగుతూ కనిపిస్తే కేసులు పెడతామని ఎస్ఐ హెచ్చరించారు.మండలములో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు, అల్లర్లకు, తావు లేకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. న్యూ ఇయర్ అంటూ యువకులు విచ్చలవిడిగా మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ మీ అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు, యువకులు ముఖ్యంగా యువత తల్లిదండ్రులు గమనించి పోలీసు వ్యవస్థ ఇచ్చిన నిబంధనలను ప్రజ లందరూ తప్పని సరిగా పాటించాలని ఎస్ఐ బి మల్లికార్జునరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మంగళవారం ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముదిగుబ్బ మండలానికి పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను తెలుగు దేశం పార్టీ నాయకులు అందజేశారు. ముదిగుబ్బ మండలానికి చెందిన సహస్ర 58,000, మల్కాపురం ఆదినారాయణ 30,786,పి. పుల్లానాయుడు 30,800, వనగాని రామకృష్ణ 35,800 చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య , ధర్మవరం పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, కలిసి ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆ చెక్కులను పంపిణీ చేసిన వారిలో ఉన్నారు.

## అంజన్న సన్నిధిలో కలెక్టర్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ%శీ% లొ ముక్కోటి ఏకాదశి పర్వదినాన ప్రత్యేక పూజల్లో ఈ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ కు దృశ్యాలువకప్పి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.అనంతరం ఆలయ విశిష్టతను కలెక్టర్కు అర్చకులు వివరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవి నాయక్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## రీ సర్వే ద్వారా భూమి హక్కులను భద్రపరుచుకోవాలి




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేద్వారా సున్నంపల్లి రెవెన్యూ గ్రామంలోని రైతులు తమ భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని మంగళవారం ఇన్చార్జి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సున్నంపల్లి సచివాలయంలో రిసర్వే గురించి రైతులకు అవగాహన కల్పించారు. జనవరి నుండి సున్నంపల్లి, ఒడిసి రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లోని రైతులు తమకు చెందిన భూ సమస్యలను రీ సర్వే ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. రైతులు రీసర్వేకి సహకరించి తమ భూముల హక్కులను భద్రపరు చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ సత్య సాయి జిల్లా
# యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక




శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాలుగవ శ్రీ సత్య సాయి జిల్లా కార్యవర్గ సమావేశం మడకశిర లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి శెట్టి పి జయచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఏకగ్రీవ ఎన్నికలలో జిల్లా యూటీఎఫ్ నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా కదిరి ప్రాంతానికి చెందిన దేవరకొండ శ్రీనివాసులు , టి. మల్లికార్జున, ఎల్.రవి వర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా, కే.సునీల్ కుమార్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గా, మధుసూదన్, జిల్లా మున్సిపల్ సబ్ కమిటీ కన్వీనర్ గా ఆజమ్ బాషా, జిల్లా క్రీడల కమిటీ సబ్ కన్వీనర్ గా సంతోష్ కుమార్, జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ కో కన్వీనర్ గా సి తాహెర్ వలి లను రాష్ట్ర కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తమ వంతు రాజీలేని పోరాటం చేస్తామని తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పీఆర్సి కమిషన్ వేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులు అర్బన్ ఎంఈఓ పోస్ట్ కేటాయించాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని,10 తరగతి 100 ల ప్రణాళికలో సెలవులను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరికి కదిరి ప్రాంతంలోని వివిధ మండలాల యూటీ ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి బారులు తీరిన భక్తులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : హైందవ సంస్కృతి సంప్రదాయాల మేరకు అత్యంత పవిత్రమైన ప్రాముఖ్యత కలిగిన వైకుంఠ ఏకాదశి పర్వదినాన దేవాలయాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వార దర్శనానికి మండల వ్యాప్తంగా గల దేవాలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక గణేశా హరిహర దేవాలయం లో దేదీప్యమానమైన దీపాలంకరణలు, సుగంధ హరిత పుష్పాలంకరణ, నూతన వైకుంఠ ద్వారం, రంగుల హరివిల్లుల దేవాలయాన్ని రూపుదిద్దడం జరిగింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ వైకుంఠుడు శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేక ఆభరణాలు, సుగంధ భరిత వివిధ పుష్ప అలంకరణతో కనుల పండుగ ల కొలువైన స్వామివార్లను తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శనంచేసుకుని అనంతరం వైకుంఠ ద్వార దర్శనంతో పునీతులయ్యారు.

## లోలూరు పంచాయతీ నందు స్వామిత్వ పై గ్రామసభ



గార్లదిన్నె మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు, ఎంపీడీవో వారి సూచనల మేరకు శింగనమల మండలంలోని లోలూరు గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ 9(2) నోటీసులు, ఇంటికి సంబంధించిన పిపిఎంలు జారీ చేశామని తెలిపారు. ఇదివరకే క్షేత్రస్థాయిలో సర్వే చేసిన ఇళ్ళకి పిపిఎమ్స్ ని తయారు చేసినట్లు తెలిపారు. స్వామిత్వ కి సంబంధించిన ధృవపత్రాలను ప్రజలకి అందజేశారు. తప్పులు ఏమైనా ఉంటె ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే సరి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్, పంచాయతి కార్యదర్శి రాజశేఖర్, సర్పంచ్ భాగ్యమ్మ, బండి బండి చౌదరి నాయకులు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా పేదరికంను జయించవచ్చు

### - ఉపాధ్యాయుడు బి. నాగేంద్ర
### - సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పదవ తరగతి విద్యార్థినిలకు సొంత డబ్బులతో మెటీరియల్ అందజేత




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్యా ద్వారానే పేదరికంను జయించవచ్చునని, ఏ విద్యార్థిని బాగా చదువుకునేందుకు పేదరికం అడ్డంకిగా భావించవద్దని ఉపాధ్యాయుడు బి నాగేంద్ర సూచించారు. మంగళవారం నగరంలోని స్థానిక గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ప్రీ మెట్రిక్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లోని పదవ తరగతి చదువుతున్న 37 విద్యార్థినీలకు .. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న ఆధ్వర్యంలో.. ఉపాధ్యాయుడు బి. నాగేంద్ర తన సొంత డబ్బుతో ప్రశ్నలు, సమాధానాలతో కూడిన మెటీరియల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నాగేంద్ర మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు దాదాపుగా గ్రామీణ పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి.. బాగా చదువుకోవాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డం కాదని, పేదరికం వల్ల చదువుని మధ్యలో ఆపేయడం వల్ల బాలికలకు బాల్య వివాహాలు జరుగుతుండడం బాధగా ఉందని, సాంఘిక దురాచారాలను రూపుమాపడంలో భాగంగా బాలికల విద్యను ప్రోత్సహించేందుకే ఉచితంగా మెటీరియల్ ను పంపిణీ చేశానని తెలిపారు. విద్యార్థులు మెటీరియల్స్ బాగా సద్వినియోగం చేసుకొని.. బాగా చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి... హాస్టల్ కు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ డబ్ల్యూ ఓ రాము నాయక్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగేష్, అప్ప కమిటీ అధ్యక్షులు బంగి ఓబుళపతి, ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు మీసుగ రామాంజనేయులు,హాస్టల్ వార్డెన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు పింఛనుదారుల ఇంటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,62,533 మంది పింఛన్దారులకు 4472 మంది సిబ్బందితో రూ.115.51 కోట్లు నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదని, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి పెన్షన్లు అందజేయాలని పింఛన్ పంపిణీ దారులకు సూచించారు. పింఛన్ల పంపిణీ పై పింఛనుదారుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని, లబ్ధిదారుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. పింఛను పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేయరాదన్నారు. ఎక్కడైనా అటువంటి సంఘటనలు దృష్టికి వస్తే సంబంధితులపై తప్పనిసరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పింఛన్ల పంపిణీ పై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డీఆర్డీఏ వెలుగు ఏపీడీలు ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేయాలన్నారు.

## కే ఎన్ పల్లి లో మేక కల్లం పై
# చోరీ చేసిన దొంగలు

గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం కె ఎన్ పల్లి గ్రామంలో అర్ధరాత్రి సమయం లో ఎ రామరెడ్డి తండ్రి పేరు ఆలప్ప ఇంటి ముందు ఉన్న మేక కల్లం పై దొంగలు చోరీకి పాల్పడ్డారు,ఇంట్లో ఉన్న ఎ రామరెడ్డి నిద్ర సమయం లో ఇంటికి గడి పెట్టి శబ్దం లేకుండా కల్లం తీసి మేకలను 15 మేకలు కొల్లగొట్టారు సుమారు 1,50,000 రూపాయలు విలువ చేసే మేకలను కొల్లగొట్టారు 30/12/2025 మంగళవారం గుడిబండ పోలీస్ స్టేషన్ నందు చోరీకి పాల్పడిన దొంగలను పట్టుకోవాలని కేసును నమోదు చేసుకున్నాడు పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేస్తూ దొంగలను పట్టి నాకు న్యాయం చేస్తారని విన్నవించుకున్నాడు.

## దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : హిందువులకు అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని మల్లవేమల క్రాస్ లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి, వైకుంఠ ద్వార దర్శనానికి స్థానికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి మల్లికార్జున,శంకరాచారి, కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## సాగుభూమి కోల్పోయాం.. న్యాయం చేయండి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : 60 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఎఫ్ ఈ ఎస్ సంస్థ గుంత తీసిందని, వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న తనకు న్యాయం చేయాలని గౌకనపల్లి గ్రామానికి చెందిన యేసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శారదకు వినతిపత్రం అందజేశారు. తనకు కొంత పట్టా భూమి ఉందని, దానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నాని తెలిపారు. ఎస్ ఈ ఎస్ సంస్థ తరపున గత కొన్ని రోజుల క్రితం క్యాపిటల్ పాండ్ నిర్మించారన్నారు. ఈ విషయమై డిప్యూటీ తహసీల్దార్ స్పందిస్తూ విచారణ జరిపి బాధితునికి న్యాయం చేస్తామన్నారు. ఎఫ్ ఈ ఎస్ క్లస్టర్ ఇంచార్జ్ మణి సుధ వివరణ ఇస్తూ ఆ గ్రామంలో లక్షా 46 వేల రూపాయలతో పశువులకు,అడవి జంతువుల కు త్రాగు నీరందించా లానే ఉద్దేశ్యంతో సి ఆర్ పి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాపిటల్ పాండ్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దొంక, కుంటలలో ఈ పాండ్ నిర్మిస్తామని,సాగు భూమి అన్న విషయం తమకు తెలియదన్నారు. గ్రామ పంచాయతీ అనుమతి పొందినతర్వాతనే నిర్మాణం చేపట్టారు వివరణ ఇచ్చారు.

## ఏపీటీఎఫ్ నూతన డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ



కుందుర్పి(మేజర్ న్యూస్) ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన ఆవరణంలో ఏపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ మైలారప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన నూతన డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖఅధికారిలు లక్ష్మీదేవి మరియు తిప్పేస్వామి,ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు బీసీ తిమ్మప్ప,ఈరప్ప జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్యలు పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం జిల్లానాయకులు బొమ్మయ్య మాట్లాడుతూ గత 78 సంవత్సరాల నుండి ఉపాధ్యాయసమస్యలపై నిరంతరం పోరాటాలను సాగిస్తూ సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషిస్తున్న ఎపిటిఎఫ్ అభివృద్ధి కోసం నూతన వరవడితో ముందుకు సాగుదాం అన్నారు. అనంతరం పలు జీఓలతో కూడిన పుస్తకాన్ని డైరీ క్యాలెండర్లను అందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా కౌన్సిలర్ రవి కుమార్, లక్ష్మన్న ఉపేంద్ర,నాగరాజు,తిప్పేస్వామి మహిళా ఉపాధ్యాయులు సునీత, శిరీష, ప్రియాంక, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో పౌరహక్కుల దినోత్సవము...




లేపాక్షి మేజర్ న్యూస్ :- మండల పరిధిలోగల కల్లూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం తాహసిల్దార్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ తమ హక్కులను తెలుసుకోవాలని అలాంటప్పుడే మనం ముందుకు సాగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రమీల, ఏఎస్ఐ షర్ఫుద్దీన్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య, వీఆర్వో అంకిత ఇతర గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపు..23 మంది బూత్ కన్వీనర్‌లకు సన్మానం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పార్టీ ఆశయ సాధనకు, పార్టీ ఆదేశాల మేరకు ప్రజా చైతన్యానికి, సంక్షేమానికి క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా కృషి చేసిన వారిని పార్టీ గుర్తించి సముచిత ప్రాధాన్యతను, భరోసాను కల్పిస్తుందని టిడిపి నాయకులు కమతం కాటమయ్య, మనో హర్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉత్తమ బూత్ కన్వీనర్లుగా ఎంపిక చేసిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ధర్మవరం పట్టణ అధ్యక్షులు సుధాకర్, మండల క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ మండలం లో ఉత్తమ బూత్ కన్వీనర్లుగా ఎంపికైన 23 మందిని ఘనంగా సత్కరించి పార్టీ అందజేసిన జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అన్ని వేళలా అండదండలుగా ఉంటూ పార్టీకి వెన్నెముక నిలిచి కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగు గుర్తింపు ప్రాధాన్యత తెలుగుదేశం పార్టీ ఇచ్చి వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు. పార్టీకి తాము చేసిన కృషిని గుర్తించి ప్రశంసిస్తూ జ్ఞాపికలు అందించడం తమపై బాధ్యతను పెంచిందని, తమను గుర్తించిన పార్టీ అధిష్టానానికి, ప్రజాప్రతినిధులు, నాయకులకు ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.

## గోవిందుని నామంతో ప్రజల సంబరాలు



నార్పల మేజర్ న్యూస్ మండల పరిధిలోని స్థానిక వెంకటేశ్వర ఆలయం ,చెన్నకేశవ స్వామి ఆలయం మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో కిక్కిరిసిపోయింది. ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే వైకుంఠ ద్వార (ఉత్తర ద్వార) దర్శనం కోసం వేకువజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించండి




అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలోని కోడిపల్లి, ముక్కడం పల్లి,పూలపల్లి,జంగమరహళ్లి, దాసే గౌడనహళ్లి,డొక్కలపల్లి, హనుమనపల్లి, హెచ్ డి హళ్ళి, సుగాలి తాండ , వద్రహట్టి, గాయత్రీ కాలోని, హ ళ్లికె ర, ఆర్.గొల్లహ ట్టి, తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక దశాబ్ద కాలంగా పల్లె ప్రజలు నేటికీ పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పై గ్రామాలకు ఆటోలు కూడా తిరగకపోవడంతో రాకపోకలకు పల్లె ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎమర్జెన్సీ పనులకు ఇంటి అవసరాలకు అంగట్లో సరుకులు,కూరగాయలు కొనటానికి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్న , వృద్ధులు, చిన్నారులు అనారోగ్యం పాలైతే ఆసుపత్రులకు మెడికల్ స్టోర్ లకు వెళ్లాలన్న, పెండ్లి శు భకార్యాలకు బట్టల దుకాణాలకు, గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు తదితర పనుల కోసం పల్లెల నుంచి మండల కేంద్రానికి అగళి కి రావలసి ఉంటుంది అయితే సమయానికి ఆటోలు దొరక్క పోవడంతో పల్లె ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అందరి ఇళ్లల్లో టూవీలర్లు లేక ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆస్పత్రికి చేరుకోవడానికి పలు అవస్థలు పడుతున్నారు. కావున ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మండలంలోని పల్లె ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిర నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందజేసిన డీకే బాబు



తలుపుల, మేజర్ న్యూస్: మండలంలోని గుండువారిపల్లి పంచాయతీ గుండువారిపల్లి క్రాస్ నందు శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నిర్మాణానికి తలుపుల మండల వైసీపీ కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డీకే బాబు) రూ.50 వేలు ఆయన ఆఫీస్ నందు మంగళవారం అందజేశారు. షిరిడి సాయిబాబా మందిరం నిర్మాణానికి అడిగిన వెంటనే సహాయాన్ని అందజేసిన డీకే బాబు కి గుండువారిపల్లి గ్రామ ప్రజలు, మందిరం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కుల శేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆవుల వివేకానంద రెడ్డి, మౌలా, ఉత్త రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యర్రం రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీనాథ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

### బాలికల కళాశాలలో గెస్ట్ లెక్చరర్ అవసరం



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలంలోని ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతిబాపూలే బాలికల కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీషు బోధన కోసం గెస్ట్ లెక్చరర్ పోస్టుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మంజుల ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా బి.ఎడ్ / టి.ఇ.టి అర్హత కలిగిన ఉండాలి ఎంపికైన అభ్యర్థికి నెలవారీగా రూ.24,000 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ తాజా పాస్‌పోర్ట్ ఫోటో, మరియు అర్హత పత్రాల తో కలిపి కళాశాల కార్యాలయాన్ని ప్రత్యక్షంగా సంప్రదించవచ్చు. స్థానికంగా విద్యారంగంలో సేవలందించాలనుకునే మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల యాజమాన్యం ఫోన్ నంబరు: 6303745918 సంప్రదించండి నిరుద్యోగ యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

### ఉత్తరద్వార దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

### కిటకిటలాడిన వైష్ణవాలయాలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ధనుర్మాస శుద్ద ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని వైష్ణవ దేవాలయాలు భక్తలతో కిటకిటలాడాయి. ఉత్తరద్వార దర్శనం ముక్తికి మార్గమని ఉదయం నుండే భక్తులు ప్రసిద్ధ శ్రీ ప్రసన్న వేంకటేశ్వరాలయం, పాండురంగ స్వామి ఆలయం, మల్లాపురం వద్ద వెలిసిన శ్రీ లక్ష్మీనవనరసింహస్వామి ఆలయం తో పాటు ఆంజనేయ స్వామి ఆలయం, కోదండ రామస్వామి ఆలయం, వేణుగోపాల స్వామి దేవాలయాల వద్ద భక్తులు బారులు తీరి దర్శనం చేసుకున్నారు. వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగా పట్టణంలోని కోటలో వెలిసిన శ్రీ ప్రసన్న వేంకటరమణ స్వామి కి ఆలయ అర్చకులు ఉదయం 4.30 గంటలకు పంచామృతాభిషేకం గావించి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, తులసీ అర్చన గావించారు. విద్యుత్ దీపాలతో దేవాలయాన్ని శోభాయమానంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండే భక్తులు ఆలయానికి చేరుకుని, వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయ కమిటీ చేర్మెన్ నల్లపూల వెంకటేశులు, కార్యనిర్వాహణాధికారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. అలాగే కణేకల్లు రోడ్డులో గల శనీశ్వరాలయం, సాయిబాబా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు.